సాయి సూర్య
రంగారెడ్డి
తెలుగు దిన పత్రిక
www sa suryaa com
T/TG/2024/ 225/9690/1229
పేజీలు : 08 వెల : 04/-
ప్రచురణ : హైదరాబాద్ సంపుటి : 01, సంచిక : 39, ఎడిటర్ : పోలగోని రాజేష్, మంగళవారం 01-4-2025

## ఆ భూములతో సెంట్రల్ వర్సిటీకి సంబంధం లేదు

2లో

## స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలవాల్సిందే

2లో

# హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు

- గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటుకు సుముఖం
- సిఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్,మార్చి31:** ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఏఈఈఈ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. వాన్ గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం బంజారాహిల్స్‌లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈఓ సలీం రాంజీ, ఐటీ- డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జిసిసి-వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు.



ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో తమ జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపింది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తుంది ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు తమ సేవలు అందిస్తుంది. హైదరాబాద్‌లో వాన్ గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ఎ÷-లాన్ చేస్తోంది. హైదరాబాద్ లో వాన్ గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్

మిగతా 2లో



## రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పొడిగింపు

- 5 నుంచి 14 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటన
- అధికారులతో వీడియో భట్టి వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్,మార్చి31:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు పొడిగించినట్లు డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సోమవారం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశానిర్దేశంచేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తుందని డిప్యూటీ- సీఎం తెలియజేశారు. దశాబ్ద కాలంగా

మిగతా 2లో

# త్వరలోనే మోడీ రిటైర్‌మెంట్

- నాయకత్వ మార్పు తప్పదు
- ఆర్ఎస్ఎస్ ఆలోచన కూడా ఇదే
- మోడీ ఆర్ఎస్ఎస్ కార్యాలయ సందర్శనపై సంజయ్ రౌత్



**ముంబై,మార్చి31:** జాతీయ స్థాయిలో నాయకత్వ మార్పు కోసం ఆర్ఎస్ఎస్ ఒత్తిడి తెస్తోందని శివసేన నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఆర్ఎస్ఎస్ ఇప్పుడు తదుపరి బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవడంలో బీజీగా ఉంది.. ప్రధాని మోడీ పర్యటన సంఘ్ పరివార్‌లోని విస్తృత రాజకీయ ఎత్తుగడలో భాగమని సంజయ్ రౌత్ ఆరోపించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీపై నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇటీవల నాగ్‌పూర్‌లోని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని సందర్శించడంపై శివసేన యూబీటీ- నాయకుడు సంజయ్

మిగతా 2లో

# ప్రజారోగ్యానికి 64 వేల కోట్లు ఖర్చు

- దారిద్ర్యరేఖ నుంచి 25 కోట్ల మందికి విముక్తి
- హిమాచల్ పర్యటనలో హోంమంత్రి అమిత్ షా



**సిమ్లా,మార్చి 31:** ప్రజారోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వం 64 వేల కోట్లు ఖర్చు చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. సోమవారం హర్యానా హిసార్‌లో జరిగిన మహారాజా అగ్రసేన్ మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమిత్‌షా మోడీ ప్రభుత్వ విజయాలను ప్రస్తావించారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం 25 కోట్ల మందిని దారిద్ర్యరేఖ నుంచి బయటకు తీసుకొచ్చింది. 20 కోట్ల మందికి ఆశ్రయం కల్పించడానికి నాలుగు కోట్ల ఇళ్లను నిర్మించాం. 81 కోట్ల మందికి నెలకు ఐదు కిలలో ఉచిత రేషన్‌ను కేంద్ర ప్రభుత్వం అందించిందని ఆయన అన్నారు. 2014 వరకు 12 కోట్ల కుటుంబాలకు టాయిలెట్ సౌకర్యాలు లేవు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి

మిగతా 2లో

## భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా..?



- హెచ్‌సీయూలో స్టూడెంట్స్ లాఠీచార్జ్ దారుణం
- పోలీసుల చర్యలతో భయానక వాతావరణం
- విద్యార్థులంటే ప్రభుత్వానికి మానవత్వం లేదా
- బీజేపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం

**హైదరాబాద్, మార్చి31:** భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలించాల్సిన గత్యంతరం ఏం వచ్చిందని, హెచ్‌సీయూలో స్టూడెంట్స్‌పై లాఠీచార్జ్ చేయడం దారుణమని బీజేపీ కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. సోమవారం మీడియాతో కేంద్రమంత్రి మాట్లాడుతూ.. హెచ్‌సీయూ భూములకు సంబంధించి మీడియాలో వచ్చిన దృశ్యాలు చూసి తెలంగాణ సమాజంలో బాధపడని వ్యక్తి లేడన్నారు. విద్యార్థులను మానవత్వం లేకుండా లాక్కెళ్లడం దారుణమన్నారు. హెచ్‌సీయూలో ఒక భయానక వాతావరణాన్ని సృష్టించారన్నారు. అమ్మాయిలను ఈడ్చుకెళ్తున్న వీడియోలు చూస్తే బాధేస్తోందన్నారు. ఆ వీడియోలను చూసి ప్రతీఒక్కరూ చలించిపోయారన్నారు. యూనివర్సిటీలోని 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా అంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూములకు అమ్మకపోతే

మిగతా 2లో

# హెచ్‌సియూ భూముల అమ్మకం దుర్మార్గం



- కోర్టు తీర్పు రాగానే అమ్మకానికి సిద్ధం
- విద్యార్థుల పోరాటం అభినందనీయం
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

**హైదరాబాద్,మార్చి31:** హెచ్‌సియూ భూములు అమ్మకాన్ని కెటిఆర్ తీవ్రంగా తప్పు పట్టారు. తున్నారని ప్రభుత్వాన్ని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయని అన్నారు. 400 ఎకరాలు అమ్మి.. రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చూస్తున్నారని విమర్శించారు. ఫ్యూచర్ సిటీలో 50వేల ఎకరాలు సిద్ధం చేస్తూ.. ఈ 400 ఎకరాలు ఎందుకని ప్రశ్నించారు. హైకోర్టులో పిటిషన్ విచారణకు రాకముందే భూములు చదును చేస్తున్నారని, హెచ్‌సీయూ భూములపై రాహుల్‌గాంధీ ఎందుకు మాట్లాడటం

మిగతా 2లో

## మూడోసారి అధ్యక్షుడి నయ్యయే ఛాన్స్

2లో



- జోక్ కాదు.. నిజమే చెబుతున్నాను
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్య



## బెట్టింగ్ యాప్స్‌పై ప్రత్యేక బృందం ఏర్పాటు

- ఆదేశాలు జారీ చేసిన డీజీపీ జితేందర్

**హైదరాబాద్, మార్చి31:** కొంతకాలంగా బెట్టింగ్‌యాప్స్ వల్ల ఎంతోమంది అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్‌చేస్తున్న పలువురు సినీ యాక్టర్లకు నోటీసులు పంపి కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ యాప్స్ వ్యవహారంపై ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈమేరకు డీజీపీ జితేందర్ ఆదేశాలు జారీచేశారు. సీఐడీ అదనపు డీజీ పర్యవేక్షణలో సిట్ దర్యాప్తు చేపట్టనుంది. ఇందులో ఐజీ ఎం.రమేష్‌తోపాటు ఎస్పీలు సింధు శర్మ, వెంకటలక్ష్మి, అదనపు ఎస్పీ చంద్రకాంత్, శంకర్‌లను సభ్యులుగా

మిగతా 2లో

# త్వరలోనే మోడీ రిటైర్‌మెంట్

రౌత్ సంచలన వ్యాఖ్యలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన పదవీ విరమణ ప్రణాళికలను ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు మోడీ తెలియజేశారని పేర్కొన్నారు. ఇక, ప్రధాని మోడీ వారసుడిని ఆర్‌ఎస్‌ఎస్ నిర్ణయిస్తుందని ఆయన తెలిపారు. నాకు తెలిసినంత వరకు గత 10-11 సంవత్సరాలలో మోడీ జీ ఎప్పుడూ కూడా ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించలేదు. ఇప్పుడు సందర్శించడం చూస్తుంటే కేవలం వారిసుడి ఎంపిక సందర్భంగానే ఇది జరిగిందన్న అనుమానం కలుగుతోందని అన్నారు. ఇక భవిష్యత్ నాయకుడిని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిర్ణయిస్తుందని సంజయ్ రౌత్ పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ గురించి నేను అర్థం చేసుకున్న రెండు విషయాలు మీకు తెలియజేస్తున్నాను.. మొదటిది, ఆ సంస్థ దేశ నాయకత్వంలో మార్పును కోరుకుంటుంది.. రెండోది, మోడీ జీ కాలం ముగిసింది.. ఆయనను కూడా మార్పును కోరుకుంటున్నారని చెప్పారు. మోదీ ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించడంలో వేరు పనులేమి ఉంటాయని అన్నారు. గత పదేళ్లలో ఎన్నడూ ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయానికి వెళ్లని ప్రధాని ఇప్పుడు వెళ్లడం వెనక ముఖ్యమైన కారణం ఇదే అయి ఉండొచ్చని అన్నారు. ఆయన పదవీవిరమణ చేయాలని యోచిస్తున్నారని.. తన రిటైర్మెంట్ ప్రణాళికల గురించి ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌తో చర్చలు జరపడానికే అక్కడికి వెళ్లి ఉంటారని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఆర్‌ఎస్‌ఎస్ దేశ నాయకత్వంలో మార్పును కోరుకుంటున్నట్లు నేను నమ్ముతున్నాను. వారు ముందుగా తదుపరి భాజపా చీఫ్‌ను ఎన్నుకోవాలను కుంటున్నారు. ఆ సంస్థ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని అనుకుంటున్నారని.. అందుకే ఆయన మోహన్ భాగవత్‌ను కలిసి రిటైర్మెంట్ పత్రాన్ని సమర్పించడానికి వెళ్లి ఉంటారని సంజయ్ రౌత్ అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే మోదీ రాజకీయ వారసుడు మహారాష్ట్ర నుంచే వస్తాడని బలంగా నమ్ముతున్నానని కూడా సంజయ్ రౌత్ అన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ రిటైర్మెంట్‌పై సంజయ్‌రౌత్ చేసిన వ్యాఖ్యలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కొట్టిపడేశారు. మోదీ నాయకత్వంలో తాము ఇంకా చాలా ఏళ్లు పని చేస్తామని అన్నారు. 2029లోనూ ఆయన ప్రధానిగా సేవలందిస్తారని పేర్కొన్నారు. సమర్థవంతమైన నాయకుడు తమను నడిపిస్తున్నప్పుడు వారసుడి కోసం వెతకాల్సిన అవసరం ఏముంటుందని ప్రశ్నించారు. 11 ఏళ్ల క్రితం ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రధాని మోదీ తొలిసారిగా ఆదివారం నాగ్‌పుర్‌లోని సంఘ్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. తొలుత డా.హెడ్గేవార్ స్మృతి మందిరానికి వెళ్లిన ప్రధాని.. సంస్థ వ్యవస్థాపకుడు డా.కేశవ్ బలిరామ్ హెడ్గేవార్, రెండో సర్‌సంఘ్‌చాలక్ ఎంఎస్ గోళ్వాల్కర్‌లకు నివాళులు అర్పించారు. అనంతరం స్మృతిభవన్‌లో ఆరెస్సెస్ పదాధికారులతో భేటీ అయి వారితో గ్రూప్‌ఫొటో దిగారు.

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను దేశ అజరామర సంస్కృతి, ఆధునికీకరణ వటవృక్షంగా అభివర్ణించారు. కాగా దేశ ప్రధానులు ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయాన్ని అధికారికంగా సందర్శించడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో వాజ్‌పేయి మూడోసారి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దీనిని సందర్శించారు. అయితే అప్పట్లో ఎలాంటి విమర్శలు రాలేదు.

కేవలం మోడీ సందర్శించడంతోనే సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. బిజెపితో సంజయ్ రౌత్‌కు ముందునుంచి పొసగడం లేదు. ఇదికూఆ గమనించాల్సి ఉంది.

# హెచ్‌సియూ భూముల అమ్మకం దుర్మార్గం

లేదని నిలదీశారు. హెచ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి అన్ని రకాలుగా అండగా నిలుస్తామన్నారు. ఈ వ్యవహారంపై హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు స్పందించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ నగరం, విశ్వవిద్యాలయ భవిష్యత్ కోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు పడుతున్న ఆరాటం చాలా గొప్పదని కెటిఆర్ అన్నారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన అణచివేతకు పాల్పడుతుందని కేటీఆర్ మండిపడ్డారు. యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు కేటీఆర్ తెలంగాణ భవన్‌లో కలిశారు. వారి పోరాటానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంఆ ఆయన మాట్లాడుతూ.. 'తొలి దశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవ చేస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇది . హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పది' అన్నారు.

ఈ మధ్య కొత్తతరం పిల్లల్లో విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు బాధపడతాం. కానీ, ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటానికి సెల్యూట్ చేస్తున్నాం. ఇక్కడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా కొన్ని ప్రశ్నలను విద్యార్థుల తరపున పార్టీ తరపున అడుగుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ- విద్యార్థులపైన, యూనివర్సిటీ- భూములపైన రాజకీయం చేస్తున్నది? వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది? ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలని డిమాండ్ చేశారు. గచ్చిబౌలి నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాలో నగరం విస్తృతంగా పెరిగింది. ఒక కాంక్రీట్ జంగల్‌గా మారింది. భారత దేశంలోని ఏ నగరంలో అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయి. పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ-, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. పశ్చిమ హైదరాబాద్‌లో భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది' అంటూ ఆందోళన వ్యక్తం చేశారు.

సెంట్రల్ యూనివర్సిటీ- చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటు-ంది. ఒక ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అనేది చేయకుండా ఏ విధంగా ఈ 400 ఎకరాలు అమ్ముతారని విద్యార్థులు అడుగుతున్నారు.

ఈ 400 ఎకరాలను అమ్మేముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావంపై అధ్యయనం చేయాలి అని అడుగుతున్నారు. 2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించింది. కేవలం స్టేడియాలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు- చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చింది. కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నది. 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది.

కానీ, ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ.30వేలకోట్లు- సేకరించాలని ప్రయత్నం చేస్తుంది. రేవంత్ రెడ్డి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండాను ప్రజలు నిర్ణయిస్తారు. ఇప్పటికే వేల ఎకరాల భూమి మీకు అందుబాటులో ఉన్నప్పుడు 45 వేల ఎకరాలను అమ్ముకునే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని కేటీఆర్ ప్రశ్నించారు.

# భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా..?

తెలంగాణ రాష్ట్రాన్ని పాలించే స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదని విమర్శించారు. ఈనెల గడవాలంటే హెచ్‌సీయూ భూములను అమ్మాలనే ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. రాబోయే తరాలకు గజం జాగ కూడా ఉంచే పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదన్నారు.

రాష్ట్రంలోని అన్ని భూములను అమ్మేస్తారని వ్యాఖ్యలు చేశారు. భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలించడం ఏంటి.. కేఏపాల్‌కు రాష్ట్రం ఇచ్చినా భూములమ్మి పాలిస్తారని అన్నారు. భూములమ్మి రాష్ట్రాన్ని పాలించే ప్రభుత్వం ప్రజలకు అవసరం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఈ రాష్ట్రానికి తలమానికమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హెచ్‌సీయూ భూములు అమ్మి అప్పులు కట్టాలని నీచమైన ఆలోచన రేవంత్ ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు.

స్మశాన వాటికలకు, పార్కులకు జాగా లేకుండా పోతున్న రోజులివని.. కానీ రేవంత్ రెడ్డి ఎందుకు ఇలాంటి దుర్మార్గ నిర్ణయాలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. తిరోగమన నిర్ణయాలే తప్ప పురోగతి చర్యలు ఒక్కటి లేవన్నారు. హెచ్‌సీయూ విద్యార్థుల మీద పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఏబీవీపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడమే కాకుండా పోలీస్‌స్టేషన్‌లో వారిని చితకబాదారన్నారు. బీఆర్ఎస్ పార్టీ కంటే కాంగ్రెస్ పార్టీ అరాచకం అధికమన్నారు. వెంటనే హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. హెచ్‌సీయూ భూములను అమ్ముతుంటే విద్యా కమిషన్ చైర్మన్‌లు, మెంబర్‌లు ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. వీరంతా కూడా హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని సమర్థిస్తున్నట్లే అని అన్నారు. భూములను ఎలా అమ్ముకుంటారని ప్రశ్నిస్తే ఇంతకు తెగిస్తారా అంటూ మండిపడ్డారు. దొంగల్లా రాత్రి పూట జేసీబీలతో చదును చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ అధికారంతో హెచ్‌సీయూకు వెళ్తున్నారని ప్రశ్నించారు. యూనివర్సిటీ భూములను అమ్మొద్దంటే విద్యార్థులను అడ్డుకుని అరెస్ట్ చేయడం దారుణమన్నారు. విద్యార్థుల ఆందోళనలకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. వెంటనే ప్రభుత్వం భూముల వేలం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని.. లేదంటే ప్రత్యక్ష చర్య లతో రంగంలోకి దిగుతామని రాష్ట్ర ప్రభుత్వానికి ఈటల రాజేందర్ హెచ్చరిక జారీ చేశారు.

# రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పొడిగింపు

నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు.

దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని మండలపరిషత్, పురపాలక కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని, అభ్యర్థులు అక్కడికక్కడే దరఖాస్తు చేసుకునే విధంగా ఏర్పాట్లు- చేయాలని జిల్లాల కలెక్టర్లను భట్టి ఆదేశించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

ఐటి,పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎంపి-కై-న లబ్ధిదారులకు పరిశ్రమల శాఖ అవగాహన కల్పిస్తుందని తెలిపారు. ఈ పథకం విజయవంతం కావడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రతి మండల కార్యాలయంలోనూ, పురపాలక కార్యాలయంలోనూ దరఖాస్తులను అందుబాటు-లో ఉంచాలని అన్నారు. ఈ దరఖాస్తుల పరిశీలనకు మండలస్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి బ్యాంకర్లతో త్వరలో సమావేశం నిర్వహించి పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు, ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, ఎస్ సి డెవలప్ మెంట్ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆ భూములతో సెంట్రల్ వర్సిటీకి సంబంధం లేదు

## - మంత్రి పొన్నం ప్రభాకర్ సమర్థన



**హైదరాబాద్,మార్చి31:** సెంట్రల్ యూనివర్సిటీ భూములపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. హెచ్‌సియూకి పక్కనే ఆనుకుని ఉన్న ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రైవేట్ సంస్థలకు 21 ఏళ్ల క్రితం కేటాయించిన భూమిని న్యాయ పోరాటం చేసి తిరిగి తెలంగాణ ప్రభుత్వం దక్కించుకుందని తెలిపారు. భూముల వేలం, అక్కడ చేపట్టబోయే అభివృద్ధి పనులతో యూనివర్సిటీకి ఎలాంటి నష్టం వాటిల్లదన్నారు. అభివృద్ధికి పనులకు ఇచ్చిన భూమిలో చెరువు లేదని స్పష్టం చేశారు. అవసరం అయితే మరోసారి హెచ్‌సియూ భూములపై ప్రభుత్వం పున: పరిశీలన చేస్తుందని హామీ ఇచ్చారు. యూనివర్సిటీ భూములను కాపాడడానికి తమ ప్రభుత్వం కట్టు-బడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కాగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- లో భూములు చదును చేయడాన్ని నిరసిస్తూ విద్యార్థులు ఆదివారం రాత్రి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. అయితే అక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు- చేసుకోకుండా పోలీసులు ముందస్తుగా భారీ భద్రతను ఏర్పాటు- చేశారు. యూనివర్సిటీ- పరిధిలోని 400 ఎకరాలను బుల్డోజర్లతో చదును చేసేందుకు ప్రయత్నించడంతో విద్యార్థి సంఘాలు అడ్డుకునేందుకు ప్రయత్నించాయి. వెంటనే పనులను ఆపాలని అక్కడే బైఠాయించి నిరసన తెలుపగా వారికి పోలీసులకు మధ్య స్వల్ప తోపులాట చోటు-చేసుకుంది.

# సీఎం అనే సోయి లేని రేవంత్

## - రోజురోజుకూ దిగజారుడు మాటలు
## - నీళ్లివ్వలేని కాంగ్రెస్ సర్కార్‌తో రైతులకు ఇబ్బందులు : జగదీశ్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి31(ఆర్‌ఎన్‌ఎ):** ముఖ్యమంత్రి అనే సోయి లేకుండా సీఎం రేవంత్‌రెడ్డి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. ఆయన భాష తీరే ఆయన్ను బొందపెడుతుందని వ్యాఖ్యానించారు. అదే భాష, అవే పదాలు.. ముఖ్యమంత్రి స్థాయి వచ్చినా ఆయన మూర్ఖత్వం తగ్గడం లేదని ఎద్దేవా చేశారు. హుజూర్‌నగర్ సభలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. అవే పచ్చి అబద్ధాలు, అర్థం లేని ఆరోపణలతో పబ్బం గడుపుతున్నాడని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా కేసీఆర్ మాట లేకుండా ఏ సభ సాగట్లేదని వ్యాఖ్యానించారు. సోనియా గాంధీ ఆరు గ్యారంటీలను నమ్మి ప్రజలు మోసపోయారు తప్ప.. రేవంత్ రెడ్డి మూర?త్వపు మాటలకు కాదని స్పష్టం చేశారు. కాళేశ్వరాన్ని కేసీఆర్‌కు అప్పగిస్తే మూడు రోజుల్లో నీళ్లు ఇచ్చి చూపిస్తామని చెప్పినా సీఎం రేవంత్ రెడ్డి నుంచి ఎలాంటి స్పందన లేదని జగదీశ్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పాలనలో మళ్లీ రైతులకు కష్టాలు మొదలయ్యాయని, పంట పొలాల వద్ద అన్నదాతలు కన్నీళ్లు పెడుతున్నారని అన్నారు. ఇంకా మూడేళ్లు అధికారంలో ఉంటారని తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజలు భయపడకుండా ఎండగడుతున్నారని తెలిపారు. కేసీఆర్‌కు ఉరివేస్తానని రేవంత్ రెడ్డి అంటున్నారని.. ప్రజలే రేవంత్‌కు ఉరివేసే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. ప్రజలు తిరగబడితే ఎలా కూలియాయో ఒకసారి పక్కదేశాలను చూస్తే తెలుస్తుందని హితవుపలికారు. సీఎం రేవంత్ రెడ్డి తన పద్ధతి, భాష మార్చుకోవాలని, రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని జగదీశ్ రెడ్డి సూచించారు. గత ఏడాది కొన్న సన్న వడ్లు ఎన్ని.. ఇచ్చిన బోనస్ ఎంతో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రబీ ధాన్యం కొనుగోలు చేసేందుకు ఇప్పటివరకు ఎలాంటి సమీక్షలు చేయలేదు.. అసలు కొనుగోలు చేస్తారా లేదా తెలియట్లేదని సందేహం వ్యక్తం చేశారు. నీళ్లు ఇవ్వమంటే రైతులు పొలాలు వేసుకోరని అన్నారు. నీళ్ళు ఇస్తామని నేడు ఇవ్వకపోవడంతో వేలాది ఎకరాలు నష్టపోయారని తెలిపారు. ఒక తడికి ఇస్తే వేలాది ఎకరాలు పెట్టుబడి అయినా వస్తుంది.. చివరి భూముల వరకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోళ్లపై వెంటనే ఒక ప్రకటన చేయాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మేడిగడ్డ నుంచి 9 లక్షల క్యూసెక్కుల నీరును పారించామని జగదీశ్ రెడ్డి గుర్తుచేశారు. కడుపుమండిన రైతులు, మహిళలు ప్రభుత్వానికి, రేవంత్‌రెడ్డికి శాపనార్థాలు పెడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం ఇస్తామన్న రైతు రుణమాఫీ లేదు.. రైతుబంధు లేదు.. రైతు బీమా లేదు.. ప్రతీది మభ్యపెట్టి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బోనస్ ఇవ్వాల్సి వస్తుందని అసలు ధాన్యమే కొనడం లేదని అన్నారు. ఉన్న ధాన్యం ఎంత అంటే ఎక్కడా సమాధానం లేదని చెప్పారు. ప్రతిపక్ష నాయకుల ఫోన్లను అధికారులు ఎత్తడమే మానేశారని పేర్కొన్నారు. వానాకాలంలో ఏ పంట ఎంత కొన్నారని ప్రశ్నించారు. దొడ్డు రకానికి బోనస్ ఇస్తామని మాటమార్చి సన్నధాన్యానికే బోనస్ ఇస్తామని చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న హుజూర్ నగర్‌లో నిర్వహించిన సభలో సీఎం రేవంత్ రెడ్డి అదే మూర్ఖత్వాన్ని, అజ్ఞానాన్ని ప్రదర్శించాడని జగదీశ్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్‌ను తిట్టడం తప్ప ఆయనకు వేరే పనే లేదని అన్నారు. కేసీఆర్‌పై విషం కక్కి ప్రజాక్షేత్రంలో బతకడం సాధ్యం కాదని అన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ బాగానే ఉందని అధికారులు చెబుతున్నారని.. అయినా నడిపించే సోయి ప్రభుత్వానికి లేదని అన్నారు. ఒక సాకుతో కాళేశ్వరం నీళ్లు రాకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు.

# హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు

విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జీసీసీ గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని అన్నారు. ప్రభుత్వం తరఫున తగినంత సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణముందని కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు. వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో హైదరాబాద్ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నా మన్నారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ -టె-క్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.

# బెట్టింగ్ యాప్స్‌పై ప్రత్యేక బృందం ఏర్పాటు

నియమించారు. 90 రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని ఆదేశించారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌పై ఇప్పటికే రెండు కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్ పంజాగుట్టతోపాటు సైబరాబాద్ మియాపూర్‌లో కేసులు నమోదైన విషయం తెలిసిందే. టాలీవుడ్, బాలీవుడ్ నటులతోపాటు యూట్యూబర్స్, టీవీ యాంకర్లు 25 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ రెండు కేసులను కూడా సిట్‌కు బదిలీ చేశారు.

# ప్రజారోగ్యానికి 64 వేల కోట్లు ఖర్చు

టాయిలెట్లు- అందించిన రాష్ట్రంగా హర్యానా నిలిచింది. దానికి హర్యానా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మోడీ ప్రభుత్వం మౌలిక సదుపాయాల రంగంలో విశేష కృషి చేసింది. ప్రజారోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ కేంద్రాల కోసం రూ. 64 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. గత పది సంవత్సరాల్లో 700కిపైగా ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లు, 382 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు, 602 క్రిటికల్ కేర్ బాక్స్‌లు స్థాపించాము. నేడు దేశంలో 23 ఎయిమ్స్ ఆసుపత్రులు ఉన్నాయి. గతంలో వైద్య విద్యార్థులకు కేవలం 51 సీట్లు మాత్రమే ఉండేవి. నేడు వాటి సంఖ్యను 1,15,000కి పెంచాము. రాబోయే ఐదు సంవత్సరాల్లో మరో 85 వేల సీట్లను పెంచనున్నామని ఆయన పేర్కొన్నారు. గతంలో హర్యానాలో కులతత్వం కారణంగా ఉద్యోగాలలో అవినీతి పెరిగిపోయి రాష్ట్ర పరువుపోయింది. కానీ బిజెపి ప్రభుత్వ హయాంలో 80 వేల ఉద్యోగాలు ఇచ్చి ప్రజాస్వామ్యంలో కులం ఆధారంగా రాజకీయాలు జరగవని నిరూపించింది అని అమిత్‌షా అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి హయాంలో రాష్ట్ర బడ్జెట్ 37 వేల కోట్లు ఉండేది. అదే ఇప్పుడు నయాబ్ సింగ్ సైనీ నేతృత్వంలోని హర్యానాకు కేటాయించిన బడ్జెట్ రెండు లక్షల కోట్లకు పెరిగింది అని అమిత్‌షా హైలెట్ చేశారు.

# మూడోసారి అధ్యక్షుడి నయ్యాయే ఛాన్స్

**వాషింగ్టన్,మార్చి31:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. తన పాలన ఎలా ఉంటుందో మరోసారి అందరికీ రుచిచూపిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన మూడోసారి కూడా అమెరికా అధ్యక్షుడు కావాలనుకుంటున్నారు. తాను మూడోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి మార్గాలున్నాయని ఓ న్యూస్ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ విషయంలో తాను జోక్ చేయడం లేదని వ్యాఖ్యానించారు. ఇంటర్వ్యూలో భాగంగా మరోమారు అధ్యక్షుడు కావాలనుకుంటు-న్నారా..? అందుకు ఏమైనా వ్యూహాలున్నాయా..? అన్న ప్రశ్న ట్రంప్‌కు ఎదురైంది. ఇందుకు ఆయన సమాధానమిస్తూ.. 'రాజ్యాంగం అనుమతించకపోయినా.. మూడోసారి అధ్యక్షుడు కావడానికి చాలా మార్గాలు ఉన్నాయి. ఈ విషయంలో నేను జోక్ చేయడం లేదు. నన్ను మూడోసారి కూడా అధ్యక్షుడిగా చూడాలని చాలామంది కోరుకుంటున్నారు. అయితే, దాని గురించి ఇప్పుడే మాట్లాడటం తొందరపాటే అవుతుంది. ఆ విషయం మీకు కూడా తెలుసని ట్రంప్ పేర్కొన్నారు. నిజానికి అమెరికా రాజ్యాంగం ప్రకారం ఏ వ్యక్తీ రెండుసార్లకు మించి అధ్యక్ష పదవిని అధిష్ఠించడానికి వీల్లేదు. ట్రంప్ మూడోసారి అధ్యక్షుడు కావాలంటే 22వ రాజ్యాంగ సవరణను మార్చాల్సి ఉంటుంది. దానికి అమెరికా కాంగ్రెస్‌తోపాటు- రాష్ట్రాల ఆమోదం పొందాల్సి ఉంటుంది. అది చాలా కష్టమైన పని. అమెరికా చరిత్రలో ఫ్రాంక్లిన్ రూజ్ వెల్ట్ ఒక్కరే నాలుగుసార్లు అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఇటు-వంటిది జరగకుండా నివారించడానికి 1951లో 22వ రాజ్యాంగ సవరణ తెచ్చారు. అయితే, ట్రంప్ మాత్రం మూడోసారి, వీలైతే నాలుగోసారి కూడా అమెరికాను ఏలాలని కలలు కంటున్నారు. మూడోసారి అధ్యక్ష పీఠాన్ని అధిష్ఠించడంపై ఆయన ఇప్పటికే పలు వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓ వ్యక్తి రెండుసార్లకు మించి దేశాధ్యక్ష పదవి చేపట్టేందుకు వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలంటూ పాలక రిపబ్లికన్ పార్టీ కాంగ్రెస్ (పార్లమెంటు-) సభ్యుడు యాండీ ఓగిల్స్ దిగువ సభలో ఇటీవలే సంయుక్త తీర్మానం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇది ఆమోదం పొందితే డొనాల్డ్ ట్రంప్ మూడుసార్లు అధ్యక్ష పదవికి ఎన్నిక కావడానికి వీలు కలుగుతుంది.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలవాల్సిందే

## - స్థానిక సంస్థల బలోపేతం బిజెపికే సాధ్యం
## - బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి31:** కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి కుట్రలు చేసినా తెలంగాణలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను గెలుచుకున్నామని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రచారం చేసినప్పటికీ, ఓటర్లు బీజేపీకి మద్దతు తెలిపారని ఆయన వ్యాఖ్యానించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మీటింగ్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ సహా ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థలు బలపడాలంటే బీజేపీ గెలవాలనే నినాదంతో బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతుందని తెలిపారు కిషన్ రెడ్డి. కేంద్రం ఇచ్చే నిధులు తప్ప గ్రామ పంచాయితీలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఏమాత్రం చేయలేకపోయాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి నెరవేర్చలేదని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చలేక చేతులెత్తేసిందని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ రాకుండా ఈ రెండు పార్టీలపై పోరాటం చేయాలని ఆయన బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీజేపీ బలపడాలని, రాష్ట్ర సమస్యలపై పోరాడాలని, అధికారంలోకి రావాలని ప్రజలు చూస్తున్నారు అని కిషన్ రెడ్డి అన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

### మహమ్మద్ జావిద్



**యాచారం సూర్య న్యూస్ ( మార్చి 31):** యాచారం మండల పరిధిలో సింగారంలో మహమ్మద్ జావిద్ ఆధ్వర్యంలో ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించారు. సోమవారం తెల్లవారుజాము నుండి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు ముస్లింలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## నల్లవెల్లి లో ఘనంగా రంజాన్ వేడుకలు



**యాచారం సూర్య న్యూస్ (మార్చి 31):.** మండల పరిధిలో నల్లవెల్లి గ్రామంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గులాం అక్బర్ ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 28న రంజాన్ మాసం ప్రారంభించగా మార్చి 30న సుమారు 30 రోజులు ఉపవాస దీక్షలు ముస్లింలు నిర్వహించారు. సూర్యోదయం నుండి సూర్యుడు అస్తమించిన వరకు పవిత్రంగా దీక్ష ఉంటారని చెప్పారు. ముస్లింలకు రంజాన్ అంటే ఒక పవిత్రమైన పండుగ అని ఆయన గుర్తు చేశారు. ఈ పండుగను ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రంజాన్ ని ఘనంగా జరుపుకుంటారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని సన్మానించిన మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు



**చండూర్ మార్చి 31 (సూర్య టుడే):** ఇటీవల నూతనంగా ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ గా ఎన్నికైన సిపిఐ పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ని సోమవారం మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎలుకలగూడెం లో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సత్యం కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్, చండూర్ మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, మాజీ సర్పంచులు జాల వెంకన్న, తాటికొండ సైదులు, నకిరికంటి యాదయ్య, జక్కల శ్రీను, జాజుల సత్యనారాయణ, జాజుల స్వామి, నడింపల్లి యాదగిరి, కాంగ్రెస్ నాయకులు మేడి యాదయ్య, అప్పారావు, కుమ్మం చెన్నారెడ్డి, మందుల సైదులు, రామ్ రెడ్డి, బొల్లం మహేష్, తీగల స్వామి, ముంత హేమంత్, బీసం కృష్ణ, జక్కలి మల్లేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన - చండూర్ మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు



**చండూర్ మార్చి 31 (సూర్య టుడే):** సోమవారం రోజు రంజాన్ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతూ అలాయ్ బలేయ్ చేస్తూ కులమతములకు అతీతంగా చండూర్ పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో బాగుండాలని కోరుకుంటూ ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేష్, గండూరి జనార్ధన్, ముస్లిం మత పెద్దలు మొలిసాబ్ ముజహిద్ , ఖుమ్రూ, ఖలీల్, సాధక్, హైమద్, జావీద్, నిరంజన్ అలీ, ఎజస్, వహీద్, ముజ్జు, జమీల్, లతీఫ్, రాజీద్దీన్, గౌస్, రహీం బాబా, కరంట్ శేరిఫ్, జన్ను, సమీర్, ముజిబ్, బషీర్, వాసిం, సజ్జు, నాసర్, జాఫర్,అలిం, గౌస్, అఖిల్, ఇమ్రాన్,అజిమ్,అదిల్,సర్వర్,ఫెరోజ్, జావీద్, జబ్బార్, సత్తార్, బాబుల్, హాశం యువత తదితరులు పాల్గొన్నారు.

# ఓ దినపత్రిక విలేఖరి ముసుగులో.. మట్టి దందా









- అనుమతులు లేకుండా మట్టి త్రవ్వకాలు
- అందరూ మావాళ్లే.
- ఎమ్మెల్యే అండ నాకుంది, అంత నా ఇష్టం
- ఎవరికి భయపడే ప్రసక్తి లేదు, గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్న వైనం
- కలెక్టర్, తాసిల్దార్ కు ఫోన్ లో ఫిర్యాదు

**యాచారం సూర్య న్యూస్ (మార్చి 31):.** యాచారం మండల పరిధిలో నంది వనపర్తి గ్రామంలో ఓ దినపత్రిక విలేకరి ముసుగులో యదేచ్ఛగా రెండు రోజుల నుండి అనుమతులు లేకున్నా మట్టి త్రవ్వకాలను దర్జాగా తరలిస్తున్న సంఘటన చోటు చేసుకుంది. సోమవారం గ్రామస్తుల వివరాల ప్రకారం... నందు వనపర్తిలో కామని చెరువు సర్వే నెంబర్ 540, అదే గ్రామానికి చెందిన 731 737 సర్వే నెంబర్లలో సుమారు రెండు రోజుల నుండి అక్రమంగా పది ట్రాక్టర్లు, రెండు జెసిబి లతో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలిస్తున్నారని గ్రామస్తులు అడగగా.. వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం మట్టి తీయాలనుకుంటే ప్రభుత్వానికి రుసుము తప్పనిసరిగా చెల్లించాలి. కానీ నంది వనపర్తి గ్రామంలో ప్రభుత్వానికి విరుద్ధంగా మట్టి త్రవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. గ్రామస్తులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్కు, యాచారం తహసిల్దార్ కు, ఫోన్ లో ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి, నాకు ఎమ్మెల్యే అండ ఉంది, అంతం నా ఇష్టం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. యాచారం మండల రెవెన్యూ అధికారులు స్పందించి, వెంటనే తనిఖీ చేసి ఆ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఇదేనా ప్రజా ప్రభుత్వం అంటే...

-హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అన్యక్రాంతం.
-కార్పోరేట్ లకు భూములు కట్టబెట్టడానికి ప్రభుత్వ ప్రయత్నం.
-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి శంకర్.




**ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 31** హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని వేలం వేయటానికి ప్రభుత్వం పూనుకున్నది. విద్యార్థులు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని యూనివర్సిటీ విద్యార్థులు పనిచేస్తున్న జెసిబి, బుల్డోజర్లను అడ్డుకుంటే విద్యార్థులపై అత్యంత క్రూరంగా ఈడ్చుకుంటూ అరెస్ట్ చేసిన తీరు దుర్మార్గమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి శంకర్ అన్నారు. పోలీసుల నిర్బంధంలో యూనివర్సిటీ విద్యార్థులు ఉన్న పరిస్తితి ఉన్నది. రంగారెడ్డి జిల్లాలో ఉన్న యూనివర్సిటీ భూములపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కన్ను పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం. ఏర్పడిన 3నెలల్లోనే రాజేంద్రనగర్ లో ఉన్న అగ్రికల్చర్ యూనివర్సిటీ భూమిని హైకోర్టు కోసం కేటాయించారు. ఇప్పుడు రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలి లో ఉన్న హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400ఎకరాల భూమిని లాక్కొని వేలం వేస్తూ యూనివర్సిటీ భూమి కార్పొరేట్ కంపెనీలకు అప్పనంగా అప్పజెప్పే ప్రయత్నం చేస్తుంది . రాష్ట్రంలో ప్రభుత్వ భూమి ఎక్కడ లేదన్నట్టుగా విశ్వ విద్యాలయాలకు కేటాయించిన భూములను లాక్కుంటుంది. రంగారెడ్డి జిల్లాలో ఉన్న భూములు అత్యంత విలువైనవి వాటిపై కాంగ్రెస్ ప్రభుత్వం కన్ను పడింది.
రేవంత్ రెడ్డి కి దమ్ము ఉంటే రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ లో ఉన్న రామోజీ సిటీ యాజమాన్యం 370 ఎకరాల భూమి కాజేయడానికి ప్రయత్నం చేస్తుందని, ఆ భూమిని కాపాడాలి. దోచుకునే వారిని ఏమి చేయాలని ప్రభుత్వం, రేపటి విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే విశ్వవిద్యాలయాల భూమిని వేలం వేయకుండా ఆపాలని నిరసనలు చేస్తే విద్యార్థులనీ చూడకుండా ఈడ్చుకెళుతూ అరెస్టులు చేయడమేనా ప్రజా ప్రభుత్వం అంటే. హైడ్రా పేరుతో ప్రభుత్వ భూములను కాపాడుతున్నాం అని జబ్బలు చర్చుకునే ప్రభుత్వం ఈ భూమి ఎందుకు వేలం వేస్తుందో అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలనీ భూముల వేలం ప్రక్రియను వెంటనే నిలిపివేయాలనీ ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చరణ్, శ్రీకాంత్ జిల్లా కమిటీ సభ్యులు వంశీ పాల్గొన్నారు.

# బినిర్దవెళ్ళిలో ఘనంగా ఈద్ ఉల్ ఫితర్ - పండుగ

### ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మార్చి 31):కేశంపేట మండల పరిధిలోని నిర్దవెళ్లి గ్రామంలో సోమవారం ముస్లిం సోదరులు ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.. ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు చివరి రోజైనా రంజాన్ పర్వదినాన్ని ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నిర్దవెళ్లి గ్రామ సమీపంలో ఉన్న ఈద్గా వద్ద లేమామిడి, కాకునూరు , తొమ్మిదిరేకుల, లింగంధన గ్రామాల ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు ఎండి.మక్బూల్, జబ్బార్ ఖాన్, ఖలిక్ మౌలిసాబ్, హఫీజ్ ఖాన్, నసీరుద్దీన్, జహెద్, అజీజ్, ఇస్మాయిల్ ఖాన్, ఆర్మాన్,అహ్మద్ ఖాన్, పాషా, జబ్బార్, అమేర్ , ఖాజా, ఫైజన్, అజహర్, జాకీర్, సిరాజ్ , షాబుద్దీన్,మజహర్ నాయకులు షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్ ,సింగల్ విండో డైరెక్టర్ పల్లాటి కృష్ణయ్య,నాయకులు మల్లయ్య, జంగయ్య, జైసింగ్, వెంకటేష్,జంగాచారి, శ్రీశైలం,ముత్యాలు,రామకృష్ణ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





## షాద్ నగర్ పెద్ద అన్న కు స్నేహితునికి , రంజాన్ పండుగ శుభాకాంక్షలుతెలిపిన గడ్డం శ్రీనివాస్ యాదవ్..

**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మార్చి 31):** రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం అందరికీ పెద్ద–అన్న లాగా ఉంటూ నవ్వుతూ .. అందరితో కలిసి మెలిసి ఆప్యాయతంగా నేనున్నానంటూ.. షాద్ నగర్ నియోజకవర్గం లో ఎంతోమందికి సుపరిచితుడు షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాబర్ అలీ ఖాన్, (బాబర్ బాయ్) మరియు స్నేహితుడు గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ షాద్ నగర్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ సర్వర్ భాష కు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపి అలాయ్ –భళాయి తీసుకొని శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్.

# పాశం బుచ్చయ్య గౌడ్ మరణం బాధాకరం



**మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 31** మంచాల మండలం ఆరుట్లలో సోమవారం ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుండి జారిపడి గీత కార్మికుడు పాశం బుచ్చయ్య గౌడ్ 70 మృతి. మృతునికి భార్య యాదమ్మ ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకుని పరామర్శించిన మంచాలమండలం సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికుడు బుచ్చయ్య గౌడ్ కు. ప్రభుత్వ నుండే వచ్చే బీమా ఇంకా ఎలాంటి బెనిఫిట్స్ వచ్చేది ఉన్నాఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిహారం తొందరగా అందేలా కృషి చేస్తాననిఅన్నారు.ఈ కార్యక్రమంలో.ఆరుట్ల గౌడ సంఘం అధ్యక్షుడు తంగడి పల్లి నరేందర్ గౌడ్, ఎక్సైజ్ శాఖ అధికారులు, మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,వివిధ పార్టీల నాయకులు గీత కార్మికుడు బుచ్చయ్య గౌడ్ మృత దేహాన్ని పరమర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# ఆరుట్లలో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

**లివ్యవసాయ సహకార సంఘం**

**చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి,**

**డైరెక్టర్ జెనిగే వెంకటేష్ యాదవ్.**



మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 31రంజాన్ పర్వదినం సందర్భంగా ఆరుట్ల గ్రామంలో ఉన్న ఈద్గా దగ్గరకు వెళ్లి అలాయి బాలయి తీసుకుని,ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మంచాల వ్యవసాయ సహకార బ్యాంక్ చైర్మన్. వెదిరె. హన్మంత్ రెడ్డి. డైరెక్టర్లు జెనిగే వెంకటేష్ యాదవ్, పంది రమేష్, మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములుముదిరాజ్,జిల్లా నాయకుడు వెదిరె వెంకట రమణారెడ్డి, సీనియర్ నాయకుడు. మాధగోనిజంగయ్య గౌడ్. అనంతరం ముస్లిం సోదరులు వారి సంప్రదాయ దుస్తులతో సన్మా నించారు.శీర్ కుర్మ సేవించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు జిలానీ,సలాం,జానీ,ఖలీల్,సద్దాం,బురన్,గఫార్,అమీర్,పాషా,హాజివ్ ు,సజీన్,చాన్ను తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ మాట విని ఇంట్లోనే పుట్ట గొడుగుల పెంపకం.. వేల రూపాయలు సంపాదించిన విద్యార్థులు



పుట్టగొడుగులు ముఖ్యమైన ఉద్యానవన వాణిజ్య పంట. వ్యవసాయ పొలాల్లో పండించే ఇతర పంటలతో పోలిస్తే ఈ పంటలు ఆకర్షణీయమైన లాభాలను ఇస్తాయి. భారతదేశంలో పుట్టగొడుగుల పెంపకం చాలా మందికి ప్రత్యామ్నాయ ఆదాయ వనరుగా క్రమంగా పెరుగుతోంది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం సంపాదించవచ్చు.%మంచి కుటీర పరిశ్రమవైపు మీ ఆలోచన ఉంటే.. ఇంట్లోనే పుట్ట గొడుగులు పెంచటం బెస్ట్ అంటున్నారు అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీలత. తక్కువ పెట్టుబడితో మంచి ఆదాయం సమకూరుతుందంటున్నారు.

ఈ ఏడాది కళాశాలలో నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఏఈఎల్పీలో భాగంగా పుట్ట గొడుగుల పెంపకంపై శిక్షణ ఇచ్చారు. ఓ చిన్న గదిలో తక్కువ పెట్టుబడితో పుట్టగొడుగుల పెంపకం చేపట్టి కేవలం 45 రోజుల వ్యవధిలో ఎలా పంట రాబట్టవచ్చో చూపించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెడుతూ విద్యార్థులు ప్రయోగాత్మకంగా ముత్యం చిప్ప, పాల రకాలకు చెందిన పుట్ట గొడుగు విత్తనాలు ఐదు కిలోలు తెచ్చి పెంపకం చేపట్టారు. ఖర్చులతో కలిపి రూ. 3వేలు వ్యయం అయింది. 40కిలోల పుట్టగొడుగులు ఉత్పత్తి సాధించారు. వాటిని స్థానిక హోటళ్లకు, ఇతరులకు కిలో రూ.250కి విక్రయించి రూ.10వేలు ఆదాయం పొందారు.ప్రొఫెసర్ శ్రీలత ఈ పుట్టగొడుగుల పెంపకం, వాటి ప్రాధాన్యత వివరిస్తూ.. మహిళలు, యువకులు ఎవరికైనా పుట్ట గొడుగుల పెంపకంపై ఆసక్తి ఉంటే ఉచిత శిక్షణ ఇస్తామని తెలిపారు. ఇప్పటికే నాలుగు సార్లు కళాశాలలో మహిళలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు దీన్ని సదవకాశంగా మార్చుకుని ఇంటి వద్దనే ఉపాధి పొందొచ్చని, పుట్ట గొడుగులు తింటే మంచి ప్రొటీన్ శరీరానికి అందుతుందన్నారు.పుట్టగొడుగులు పెంపకం విధానం ఆమె వివరించారు. ఆ డీటేల్స్ తెలుసుకుందాం%ఓ చిన్న గదిని శుభ్రం చేసుకుని దాని చుట్టూ 5 పరదాలు కట్టాలి. ఆపై ఎండు వరిగడ్డిని 1 నుంచి 15 అంగుళాలు వరకు కత్తిరించాలి. ఫార్మాల్డిహైడ్, కార్బండిజంను నీటిలో కలిపి ఆ ద్రావణంలో గడ్డిని 16 నుంచి 18 గంటల వరకు నానబెట్టాలి. తర్వాత గడ్డిని ఎండలో బాగా ఆరబెట్టాలి. ఎండిన గడ్డిని మొదట ఒక లేయర్ పాలిథిన్ కవర్లలో పెట్టి దానిపై విత్తనాలు వేయాలి. ఇలా నాలుగు నుంచి ఐదు లేయర్ల వరకు పెట్టి రబ్బర్తో మడిచి రోల్ కట్టాలి. అనంతరం దానికి 10 నుంచి 12 రంధ్రాలు పెట్టి.. గదిలో వేలాడదీయాలి. సరిపడా నీటి తడులు అందిస్తూ.. గదిలో తక్కువ ఉష్ణోగ్రత ఉండేలా చూసుకోవాలి. ఇలా చేస్తే%౫% కేవలం 45 రోజుల్లోనే పంట చేతికి వస్తుంది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వస్తుందని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీలత వివరించారు.


# కాలడి శ్రీ ఆదిశంకర మఠంలో ఆది శంకరాచార్య కృతులు అధ్యయన తరగతులు.. ఆసక్తి ఉన్న భక్తులు ఎలా






పుట్టగొడుగులు ముఖ్యమైన ఉద్యానవన వాణిజ్య పంట. వ్యవసాయ పొలాల్లో పండించే ఇతర పంటలతో పోలిస్తే ఈ పంటలు ఆకర్షణీయమైన లాభాలను ఇస్తాయి. భారతదేశంలో పుట్టగొడుగుల పెంపకం చాలా మందికి ప్రత్యామ్నాయ ఆదాయ వనరుగా క్రమంగా పెరుగుతోంది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం సంపాదించవచ్చు.%మంచి కుటీర పరిశ్రమవైపు మీ ఆలోచన ఉంటే.. ఇంట్లోనే పుట్ట గొడుగులు పెంచటం బెస్ట్ అంటున్నారు అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీలత. తక్కువ పెట్టుబడితో మంచి ఆదాయం సమకూరుతుందంటున్నారు. ఈ ఏడాది కళాశాలలో నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఏఈఎల్పీలో భాగంగా పుట్ట గొడుగుల పెంపకంపై శిక్షణ ఇచ్చారు. ఓ చిన్న గదిలో తక్కువ పెట్టుబడితో పుట్టగొడుగుల పెంపకం చేపట్టి కేవలం 45 రోజుల వ్యవధిలో ఎలా పంట రాబట్టవచ్చో చూపించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెడుతూ విద్యార్థులు ప్రయోగాత్మకంగా ముత్యం చిప్ప, పాల రకాలకు చెందిన పుట్ట గొడుగు విత్తనాలు ఐదు కిలోలు తెచ్చి పెంపకం చేపట్టారు. ఖర్చులతో కలిపి రూ. 3వేలు వ్యయం అయింది. 40కిలోల పుట్టగొడుగులు ఉత్పత్తి సాధించారు. వాటిని స్థానిక హోటళ్లకు, ఇతరులకు కిలో రూ.250కి విక్రయించి రూ.10వేలు ఆదాయం పొందారు.ప్రొఫెసర్ శ్రీలత ఈ పుట్టగొడుగుల పెంపకం, వాటి ప్రాధాన్యత వివరిస్తూ.. మహిళలు, యువకులు ఎవరికైనా పుట్ట గొడుగుల పెంపకంపై ఆసక్తి ఉంటే ఉచిత శిక్షణ ఇస్తామని తెలిపారు. ఇప్పటికే నాలుగు సార్లు కళాశాలలో మహిళలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు దీన్ని సదవకాశంగా మార్చుకుని ఇంటి వద్దనే ఉపాధి పొందొచ్చని, పుట్ట గొడుగులు తింటే మంచి ప్రొటీన్ శరీరానికి అందుతుందన్నారు.ఓ చిన్న గదిని శుభ్రం చేసుకుని దాని చుట్టూ 5 పరదాలు కట్టాలి. ఆపై ఎండు వరిగడ్డిని 1 నుంచి 15 అంగుళాలు వరకు కత్తిరించాలి. ఫార్మాల్డిహైడ్, కార్బండిజంను నీటిలో కలిపి ఆ ద్రావణంలో గడ్డిని 16 నుంచి 18 గంటల వరకు నానబెట్టాలి. తర్వాత గడ్డిని ఎండలో బాగా ఆరబెట్టాలి. ఎండిన గడ్డిని మొదట ఒక లేయర్ పాలిథిన్ కవర్లలో పెట్టి దానిపై విత్తనాలు వేయాలి. ఇలా నాలుగు నుంచి ఐదు లేయర్ల వరకు పెట్టి రబ్బర్తో మడిచి రోల్ కట్టాలి. అనంతరం దానికి 10 నుంచి 12 రంధ్రాలు పెట్టి.. గదిలో వేలాడదీయాలి. సరిపడా నీటి తడులు అందిస్తూ.. గదిలో తక్కువ ఉష్ణోగ్రత ఉండేలా చూసుకోవాలి. ఇలా చేస్తే%౫% కేవలం 45 రోజుల్లోనే పంట చేతికి వస్తుంది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వస్తుందని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీలత వివరించారు.

## ఎమ్మెల్సీ నీ మర్యాద పూర్వకంగా కలిసిన కాంట్రాక్టర్




**చండూరు మార్చి 31 (సూర్య టుడే):** నూతనంగా ఎమ్మెల్యే కోటలో ఎమ్మెల్సీ గా ఎన్నికైన మునుగోడు ముద్దు బిడ్డ కామ్రేడ్ నేలికంటి సత్యం నీ వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన కాంట్రాక్టర్ కర్నాటి సైదులు, సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ కలిశారు

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్ నగర్ ఈద్గాకు తరలివచ్చిన ముస్లిం సోదరులు**



**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మార్చి 31) :** షాద్ నగర్,ఫరూక్ నగర్ లో రంజాన్ పండుగను పురస్కరించుకుని సోమవారం పెద్ద ఎత్తున ఈద్గా వద్ద ప్రార్థనలు జరిగాయి. పట్టణంలోని ముస్లింలు పెద్ద ఎత్తున ఈద్గా వద్దకు వేలాదిగా తరలివచ్చారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర కాంగ్రెస్ శ్రేణులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒకరికొకరు ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను పలువురు ముస్లిం ప్రముఖులు ఈద్గా వద్ద ప్రత్యేకంగా కలుసుకున్నారు. వారందరికీ ఎమ్మెల్యే రంజాన్ పండుగ శుభాకాంక్షలు ప్రతి ఒక్కరికి తెలియజేశారు.

## షాద్ నగర్ ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు

**హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్**



**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మార్చి 31):** ఇస్లాం మతంలో అందరినీ సమానంగా గౌరవిస్థారని, ధర్మాన్ని కాపాడుతూ... పేదలను ఆదుకునేందుకు ముందుంటారని పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఫరూక్ నగర్ ఈద్గా వద్ద జరిగిన ఈద్-ఉల్-ఫితర్ సామూహిక ప్రార్థనలకు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ తో పాటు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ శ్రేణులతో కలుసుకునీ పలువురు ముస్లిం మైనార్టీ నాయకులకు వారు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ... అలై-బలై చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గత నెల రోజులుగా కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి అల్లాను అనేక ప్రార్ధనల ద్వారా ప్రసన్నం చేసుకుంటారని చంద్ర దర్శనంతో ఈద్ జరుపుకుంటారని తెలిపారు.

## ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుండి పడి వ్యక్తి మృతి



**మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 31**మంచాల మండలం ఆరుట్ల పరిసర ప్రాంతంలోని వ్యవసాయ పొలం వద్ద కల్లుగీత కార్మికుడు చెట్టు పై నుండి పడి మరణించిన సంఘటన చోటుచేసుకుంది. మంచాల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 31 వ తేదీ ఉదయం 8:00 గంటలకు ఆరుట్ల గ్రామానికి చెందిన పాశం బుచ్చయ్య 72 ఎప్పటిలాగే తన ఇంటి నుండి వ్యవసాయ పొలానికి కల్లు తీయడానికి వెళ్లి తాటి చెట్టు ఎక్కగా ముస్తాదుకు ఉన్న గొలుసు ఊడిపోయి సుమారు ఉదయం 09:30 గంటలకు కిందపడి అక్కడికక్కడే మరణించడం జరిగింది. మృతుని భార్య పాశం యాదమ్మ ఆరుట్ల నుండి చెన్నారెడ్డిగూడకు వెళ్లే దారిలో ఉన్న తన వ్యవసాయ పొలానికి వెళుతుండగా, తన భర్త కల్లు చెట్టు నుండి పడి ఉండటాన్ని గమనించింది. చెట్టు ఎక్కడానికి సహాయపడే గొలుసు ఊడిపోయి చెట్టుకు వేలాడుతూ కనిపించగా చుట్టుపక్కల ఉన్న రాజు అనే వ్యక్తిని పిలువగా అతను బుచ్చయ్యను మేల్కొలపడానికి ప్రయత్నించాడు, కానీ అతను అప్పటికే మరణించాడని నిర్ధారణకు వచ్చారు. వెంటనే బుచ్చయ్య కొడుకు బాలరాజ్ కు సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న కుమారుడు తన తండ్రి శరీరభాగాలపై గట్టి గాయాలు చూశాడు. తన తండ్రి పాశం బుచ్చయ్య మరణం వెనుక ఎటువంటి అనుమానం లేదని ఫిర్యాదుదారుడు బాలరాజ్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సిఐ మధు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎడిటోరియల్

# వసుధైక కుటుంబానికి ప్రతీక భూటాన్

%అది భూటాన్ దేశం. పర్వతాలు, కొండలతో కూడిన సుందర మైన దేశం. లోతైన లోయలు, ఆకాశాన్ని తాకే పైన్ వృక్షాలు, స్వచ్ఛందంగా ప్రవహించే నదీనదాలు, రంగురంగుల పూలు, రకరకాల పక్షులు. అంతకన్నా మౌనంగా పలకరించే మనసు కలిగిన మనుషులు, ఇంకా ఎన్నో విశేషాలు ఆ దేశం నిండా మనకు కనపడతాయి. వినపడతాయి. ఆ దేశంలో మానవతా విలువలు ప్రతి ప్రదేశంలో, ప్రతి మదిలో దర్శనమిస్తాయి. అటువంటి ప్రదేశమే భూటాన్ రాజధాని థింపూ నగరంలో ఉన్న కింగ్ మెమోరియల్. అది ఆ దేశంలోని మత సాంప్రదాయాలకు నెలవు. అది భూటాన్ మూడో రాజు జిగ్నేదొర్జి వాంగ్ చుక్ స్మారకార్థం ఆయన తల్లి ఫుంట్సో చోడన్ నిర్మించిన కట్టడం.దీనిని టిబెటన్ ఆర్కిటెక్చర్ సాంప్రదాయంలో నిర్మించారు. దీని నిర్మాణ కౌశలం చాలా ఆకర్షణీయంగా ఉంటుంది. వీటన్నిటి కన్నా మించి, ఈ ప్రదేశానికి మరొక ప్రత్యేకత ఉన్నది. ఇది మానవత కొలువుండే పవిత్ర ప్రదేశం. దీనిని నేను మొదటి సారిగా చూసినపుడు మతం, ఇతర సాంప్రదాయాలు మాత్రమే అర్ధమయ్యాయి. కానీ అంతకన్నా మించి ఒక అద్భుతమైన మానవీయ ప్రదేశం అని తెలిసి ఇటువంటి ప్రదేశం మరెక్కడా నేను చూడకపోవడం ఆశ్చర్యంగా కనిపించింది.ఇక్కడ వందల మంది వృద్ధులు, ఉద్యోగ విరమణ చేసిన వాళ్ళు కనిపిస్తారు. దీనిని చూస్తే మనం అనాధలు అందరూ ఇక్కడ ఉంటారేమో అనే భ్రమ కలుగుతుంది. ఈ ప్రదేశాన్ని సందర్శించే పర్యటకులు ఇచ్చే దానాల కోసం ఇక్కడ ఉండే బిచ్చగాళ్లమో అనుకునే ప్రమాదమంది. ఈ దేశంలో బిచ్చగాళ్ళు అనే పదం లేదని తెలిసిన తర్వాత దీని గురించి తెలుసుకోవాలనే ఉత్సాహం పెరిగింది.ఇది మూడవ రాజు స్మారకార్థం ఏర్పడిన కట్టడం. అయితే ఇది ఒక విశేషమై కలయికకు కేంద్రమైంది. ఇక్కడ చేరుతున్న వృద్ధులు, ఇతర పెద్దలు దిక్కులేని అనాధలు కాదు. అందరూ చాలా సంతోషంగా కుటుంబాలతో ఉంటున్న వాళ్ళు. కుటుంబంలోని వాళ్ళు ఉద్యోగం చేసేవాళ్ళ కార్యాలయాలకు, దుకాణాలకు ఇతర పనులకు వెళుతూ ఇక్కడ వదిలి వెళుతుంటారు.దాదాపు అందరూ అటువంటే వాళ్ళే. పిల్లలు పాఠశాలలకు, కళాశాలలకు వెళుతుంటారు కదా. అందువల్ల వృద్ధులు ఒంటరిగా ఉండాల్సి వస్తుంది. ఆ వయసులో ఒంటరిగా ఉండడం మంచిదికాదని, ఏదైనా ఆరోగ్య సమస్య ఎదురైతే సహాయం కష్టం అవుతుందని భావించినట్టు ఉన్నారు. దీనితో నగర అధికారులు, పౌరులు అందరూ ఒక నిర్ణయానికి వచ్చి పెద్దలను, వృద్దులను ఇక్కడ వెళుతుంటారు. ఇప్పుడు ఇది ఒక ఆధ్యాత్మిక కేంద్రం మాత్రమే కాకుండా, అందరు వృద్ధులు, పెద్దలు ఒక కుటుంబమైపోయారు. ఇంటి నుంచి వచ్చేటప్పుడు అందరూ తమ తమ తిండిని తెచ్చుకుంటారు. గుంపులుగా కలిసి సామూహిక భోజనాలు చేస్తుంటారు. మేము ఈ కేంద్రం సందర్శించినప్పుడు ఐదారుగురు కలిసి భోజనం చేస్తున్నారు. అందరూ 60పై బడిన వారే. అయితే అందులో ఒకరు 30 ఏళ్ళ వయస్సు ఉన్న యువతి కూడా ఉంది. ఆమెను పలకరించినప్పుడు "మా నాయనమ్మను తీసుకొచ్చాను. మిగతా పెద్దలైన మహిళలతో మాట్లాడానిపించి వచ్చాను. మా నాయనమ్మకు ఈ కేంద్రం ప్రవిత్ర దేవాలయం. ఇక్కడ వాళ్ళందరు కలిసి మెలిసి ఉంటుంటే, వాళ్ళు తమ వృద్ధాప్యాన్ని మరిచి పోతుంటారు "అంటూ సమాధానమిచ్చింది." ఒకవేళ ఏదైనా అనారోగ్యం ఏర్పడితే, అది తగ్గేదాకా రావడం కష్టం. అప్పుడు వాళ్ళు తెగ బాధ పడిపోతుంటారు. ఇక్కడికి వచ్చిన తమ శారీరక బాధలన్ని మరిచిపోతారు అని తన సమాధానాన్ని పొడిగించింది. ఇక్కడ మహిళలే కాదు. మగవాళ్ళు కూడా ఉన్నారు. ఒకాయన రిటైర్డ్ హెడ్‌మాస్టర్. ఆయన పిల్లలు అందరూ మంచి ఉద్యోగాలలో ఉన్నారు. అయినా ఆయనకు ఇదే సాంత్వన చేకూర్చే కేంద్రం. సేద తీరే సౌధం. ఇట్లా ఒక్కొక్కరు ఒక్కొక్క కథ చెపుతుంటే ఎంతో సంతోషమనిపించింది.

ఇక్కడ మరొక విషయం మననం చేసుకోవాలి. ఈ పార్క్‌లో ప్రభు త్వం తరపున కొం తమంది ఉద్యోగస్తు లు ఉంటారు. వీళ్ళందరి మీద ఒక కేర్‌టేక ర్ ఉంటారు. ఎవరికైనా అకస్మాత్తుగా ఆరోగ్య సమస్య తలెత్తితే వెంటనే అందరూ ఒక దగ్గర చేరి ఉపశమన చర్యలు చేస్తారు. ఒకవేళ తక్ష ణం ఆసుపత్రికి తీసుకెళ్ళాల్సివస్తే అందుబాటులో అంబులెన్స్ సిద్ధంగా ఉంటుంది. అక్కడ నలుగురైదుగురు ఒక కుటుంబం కాదు.. వందల మంది ఒకే కుటుంబం. అక్కడ నిజంగా వసుధైక కుటుంబానికి అసలు అర్థం కనిపించింది.భూటాన్ దేశానికి చాలా దేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. అన్ని సుందర ప్రదేశాలను చూడడం ఒక ఎత్తైతే, కింగ్ మెమోరియల్ పార్క్‌ను చూడడం మరోఎత్తు. ఇక్కడ ఎత్తైన కొండలు, లోతైన లోయలు మాత్రమే కాదు, అంతకన్న విశాలమైన హృదయాలు కనిపిస్తాయి. ఆ గుండెల సవ్వడి వినిపిస్తుంది. ఇటువంటి అరుదైన సాంప్రదాయం కలిగిన భూటాన్ ఒక బౌద్ధ దేశం. నూటికి 90 మంది బౌద్దాన్ని తమ ఆచరణ సాంప్రదాయంగా భావిస్తారు. గౌతమి బుద్దుని బోధనలు, గురు రింపో చే పద్మ సంభవ మార్గదర్శనం వారిని ఎల్లప్పుడు మంచి మనసులు కలిగిన గొప్ప మనుషులుగా నిలబెడుతున్నాయి. బౌద్ధంలో అన్ని విషయాలతో పాటు పిల్లలు, మహిళల, వృద్ధులు, గురువులకు ఒక ప్రత్యేక స్థాన మున్నది.

గౌతమ బుద్ధుడు జీవించిన కాలంలో మగధ రాజు ఆజాత శత్రువు తన సమీపంలోని వైశాలిని ఆక్రమించుకోవడానికి పథకాలు రచించాడు. అయితే దీని విషయమై గౌతమ బుద్ధుని అభిప్రాయం తెలుసుకోవడానకి తన మంత్రి వస్సకారను పంపిచాడు.అప్పుడు గౌతమి బుద్ధుడు తన శిష్యుడు ఆనందునితో ఈ విషయం సంభాషించాడు.

# భూకంపాల రాక తెలుసుకోలేమా?



%మయన్మార్, థాయ్‌లాండ్‌ల్లో రెండు భారీ భూకంపాల ప్రళయానికి మృతుల సంఖ్య వెయ్యి దాటడం అత్యంత శోచనీయం. ఈ విపత్తుతో ఛిన్నాభిన్నమైన ఆ దేశాలను ఆదుకోవడానికి ప్రపంచ దేశాలు ముందుకొస్తున్నాయి. ప్రపంచం లో అత్యధిక భూకంపాలు సంభవించే ప్రమాదకరమైన ప్రాంతాల్లో మయన్మార్ ఒకటి. గత వందేళ్లలో మయన్మార్‌లో 14 భూకంపాలు వచ్చాయి. మయన్మార్ భూగర్భంలో పొరల అమరికల్లో లోపాలు ఉన్నాయి. దీనిని సంగాయిక్ ఫాల్ట్‌గా వ్యవహరిస్తుంటారు. మయన్మార్‌లో ఈ సంగాయిక్ ఫాల్ట్ దాదాపు 1200 కి.మీ పరిధిలో విస్తరించింది. ఈ పొరల కదలికలు ఏడాదికి 11 మి.మీ నుంచి 18 మి.మీ వేగంగా జరుగుతున్నట్టు 18 మి.మీ అంటే దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ మార్పులను అంచనా వేయగలిగిన శాస్త్రవేత్తలు భూకంపాలు ఎప్పుడు, ఎక్కడ వస్తాయో ముందుగా పసికట్టలేకపోవడం ఆధునిక శాస్త్రపరిశోధనకు సవాలుగా నిలిచింది.అంతరిక్షంలో గ్రహాంతర వాసంకోసం విస్తృతంగా పరిశోధనలు సాగుతున్నాయి. ఏ గ్రహశకలం ఎప్పుడు భూమిని ఢీ కొడుతుందో ముందుగానే హెచ్చరిస్తున్నారు. సూర్యునిలో వస్తున్న మార్పులను, సౌర తుపాన్ల వ్యాప్తిని అంచనా వేస్తున్నారు. ఇన్ని జరుగుతున్నా మన భూమి అడుగున ఏం జరుగుతోందో తెలుసుకోలేకపోవడం ప్రశ్నార్థకమవుతోంది. భూమి ద్రవీకరణ చెందినప్పుడు నేల తన సహజ స్వభావ లక్షణాలను కోల్పోయి చిక్కని ద్రవంగా మారుతుందని ఫలితంగా భూకంపాలకు దారి తీస్తుందని భారత్‌లోని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడించింది. భూగర్భం ఏడు ఫలకలుగా విడిపోయి ఉంటుందని, వీటిలో కదలికలు ఏర్పడితే ఒత్తిడి పెరిగి సంఘర్షిస్తుంటాయని, ఫలితంగా ఆకస్మికంగా శక్తితరంగాల రూపంలో భూమి ఉపరితలానికి చేరి భూకంపంగా ప్రళయం సృష్టిస్తుందని శాస్త్రవేత్తలు నిర్ధారిస్తున్నారు. భూకంపాలపై జరుగుతున్న పరిశోధనల్లో కొంతవరకు పురోగతి కనిపిస్తోంది. భూకంపం రావొచ్చని ముందుగా అంచనా వేసే స్థాయి వరకు చేరుకోగలిగినా, ఎప్పుడు, ఎక్కడ కచ్చితంగా వస్తుందో చెప్పలేకపోతున్నారు. అలా చెప్పగలిగితే కొన్ని వేల ప్రాణాలను, ఆస్తులను కాపాడగలుగుతారు. ఎనిమిదేళ్ల క్రితం దక్షిణ కాలిఫోర్నియా, దక్షిణ మధ్య అలస్కా ప్రాంతాల్లో తక్కువ స్థాయి లో ప్రకంపనలు నమోదైనప్పుడు భూకంపం వచ్చే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు ముందుగానే ఊహించగలిగారు.వారు ఊహించినట్టుగానే ప్రకంపనలు సంభవించాయి. అయితే ఇది చాలా తక్కువస్థాయి ప్రకంపనలకే పరిమితం అయింది. భారీ స్థాయి భూకంపాలను మనం ముందుగా అంచనా వేయలేమా అన్నదే ఇప్పుడు ప్రశ్న. అయితే భూకంపాలు వచ్చే ముందు ఏర్పడే ప్రకంపనలను కొన్ని వన్యప్రాణులు ముందుగానే పసిగట్ట గలుగుతున్నాయని శాస్త్రవేత్తల అధ్యయనాల్లో తేలింది. భూకంపం రావడానికి కొన్ని రోజుల ముందే పాములు పుట్టల్లోంచి బయటకు వచ్చి దూరంగా వెళ్లిపోతాయని, పశుపక్షాదులు వింతగా ప్రవర్తిస్తుంటాయని చెబుతున్నారు. పావురాళ్లు తమ దిశను మార్చుకుంటాయని, కుక్కలు, పిల్లులు, ఎలుకలు అసాధారణంగా అరుస్తాయని అంటున్నారు. అలాగే నీటిలో చేపల ప్రవర్తనలో అసాధారణ మార్పులు కనిపిస్తుంటాయని వివరిస్తున్నారు. ఇంత లోతుగా పరిశీలిస్తున్నప్పుడు ఈ వన్యప్రాణుల ప్రవర్తన ఆధారంగా భూకంపాలను ముందుగానే కనుక్కునే సాంకేతికత అభివృద్ధి చేయవచ్చన్న సూచనలు వస్తున్నాయి. మన దేశంలో కూడా భూకంపాల ప్రభావం కనిపిస్తోంది. భారత దేశం భూ ఫలక ఉత్తర దిశగా ఈశాన్యం వైపు కదులుతూ ఉంటుంది. ఈ ఫలక సంవత్సరానికి 5 సెం.మీ చొప్పున కదులుతుంది. భారత దేశానికి పైభాగంలో ఉన్న యురేషియన్ భూఫలక ఉత్తరదిశగా ఏడాదికి రెండు సెం.మీ చొప్పున కదులుతోంది. ఈ రెండు ఫలకల కదలికల్లో తేడాలు ఉండడం వల్ల భారత భూఫలక, యురేషియన్ ఫలకను ఢీకొడుతుంది. అందుకే హిమాలయాల ప్రాంతాల్లో తీవ్ర భూకంపాలు సంభవిస్తున్నాయి.దేశ చరిత్రలో ఇప్పటివరకు ముఖ్యమైన భూకంపాల తీవ్రతలు 5.4 8.4 మధ్యే నమోదయ్యాయి. భూకంపం వచ్చేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను ఐదు సెస్మిక్ జోన్లుగా వ్యవహరిస్తూ ఉంటారు. ఈ లెక్కన జోన్ 5లో ఉంటే భూకంపాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్టు, జోన్ 1లో ఉంటే భూకంపం వచ్చే అవకాశం తక్కువగా ఉన్నట్టు భావించవచ్చు. జోన్ 5 లో ఉన్న ప్రాంతాల్లో రిక్టర్ స్కేలుపై 7 కంటే ఎక్కువ తీవ్రతతో భూకంపాలు వచ్చే వీలున్నట్టు అధికారులు చెబుతున్నారు. జమ్మూకశ్మీర్, పశ్చిమ, మధ్య హిమాలయాలు, ఈశాన్య రాష్ట్రాలు, అండమాన్ నికోబార్ దీవులు, ఉత్తర, మధ్య బీహార్, గుజరాత్‌లోని రానా ఆఫ్ కచ్ ఈ జోన్ లోనే ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ గత ఏడాది డిసెంబర్‌లో భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. జోన్ 3 లో తెలంగాణ లోని రామగుండం, మంచిర్యాల, భూపాలపల్లి, ఖమ్మం, బెల్లంపల్లి, భద్రాచలం ఉన్నాయి. ఆంధ్రలోని ఉభయ గోదావరి జిల్లాలు, ఒంగోలు, నెల్లూరు, విజయవాడ ప్రాంతాలు ఈ జోన్ కిందకు వస్తాయి. భూకంపాల ప్రమాదాలను నివారించాలంటే భూకంప నిరోధక నిర్మాణ విధానాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. భూకంపాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలందరికీ అవగాహన కల్పించాలి. భూకంపం సంభవించిన వెంటనే పరిశోధనలతోపాటు, ఆ ప్రకంపనలను విపత్తు నిర్వహణ సంస్థలు తక్షణమే విశ్లేషించగలగాలి. అప్పుడే అత్యవసర సేవలను బాధితులకు సత్వరం అందించడానికి వీలవుతుంది.

# విదేశీ దిగుమతులు - నష్టాల్లో కోకో రైతులు



మన రాష్ట్రంలో 75 వేల ఎకరాలలో కోకో తోటల సాగు ఉంది. ఏలూరు జిల్లాతో పాటు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో కొబ్బరి, ఆయిల్ పామ్ తోటల్లో కోకో అంతర పంటగా ఉంది. మన దేశ అవసరాలకు తగిన విధంగా ఇక్కడ ఉత్పత్తి లేదు. 80 శాతం కోకో ను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నాం. కోకో ను చాక్లెట్లు, కేకులు, వివిధ ఆహార పదార్థాల తయారీలో ఉపయోగిస్తున్నారు.

కోకో గింజలను కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయి. మన రాష్ట్రంలో మోండలీజ్ (క్యాడ్బరీ) ప్రధాన కొనుగోలు కంపెనీగా ఉంది. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర ఇస్తున్నామని కంపెనీలు చెబుతున్నాయి. గత సంవత్సరం కంపెనీలు పోటీ పడి అంతర్జాతీయ మార్కెట్ ధరకు అనుగుణంగా కిలో గింజలను రూ.1040 వరకు కొనుగోలు చేశారు. గత సంవత్సరం రైతుకు కిలో కోకో గింజలకు సరాసరి ధర రూ.749 వచ్చింది. రాష్ట్రంలో 1992 నుండి కోకో తోటల సాగు ఉన్నా ఈ విధంగా ధర వచ్చిన సందర్భాలు లేవు. ఎన్నో కష్టనష్టాలకోర్చి రైతులు కోకో గింజలు ఉత్పత్తి చేస్తున్నారు. ఈ సంవత్సరం కంపెనీలు సిండికేట్‌గా మారి అంతర్జాతీయ ధర ఇవ్వడం లేదు. పైగా అన్‌సీజన్ (వర్షాకాలపు) గింజలు కొనుగోలు చేయడం లేదు. సీజన్ కోకో గింజలు ధర రోజురోజుకీ తగ్గించి వేస్తున్నారు. కంపెనీలు ఆడిందే ఆట పాడిందే పాటగా ఉంది. కంపెనీలను ఏమీ చేయలేం అన్నట్లుగా ఉద్యాన శాఖ అధికారులు మాట్లాడుతున్నారు.

కంపెనీలు రైతులను ఇబ్బందులు పెట్టే ధోరణితోనే ఉన్నాయి. పాత గింజల కొనుగోలుపై కంపెనీలు స్పష్టత ఇవ్వడం లేదు. కంపెనీలు మాత్రం అన్‌సీజన్ గింజలు కొనలేమని, నాణ్యత లేదని బుకాయిస్తూ రోజురోజుకీ ధర తగ్గించి వేస్తున్నాయి. అధికారులు, ప్రభుత్వం కూడా కంపెనీలు కొనాలని గట్టిగా చెప్పే పరిస్థితి కనిపించడం లేదు. ఒకవేళ చెప్పినా కంపెనీలు మాత్రం తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. ఇంతక ముందు లేని గ్రేడింగ్ విధానాన్ని ముందుకు తీసుకువచ్చారు. నాణ్యతా ప్రమాణాలు గురించి మాట్లాడుతున్నారు. కంపెనీలు కొత్త గింజలు కొంటామని పాత గింజలు కొనలేమని చెప్పడం అన్యాయం. కొత్త గింజలు రూ.650 నుండి రూ.600కు ఇప్పుడు రూ.550కు, రూ.500కు ధర తగ్గించారు. ఈ ధర మరింత తగ్గిస్తామని కంపెనీలు రైతులను బెదిరిస్తున్నాయి. అన్‌సీజన్ గింజలను రూ.200 నుండి రూ.240కు కొనుగోలు చేస్తున్నారు. అయితే ఈ కొనుగోలు కూడా నామ మాత్రమే. అక్కడక్కడ కొనుగోలు చేసినా చాలా తక్కువ ధర ఇస్తున్నాయి. రైతులు గత్యంతరం లేక అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. ఇటీవల ఎరువులు, పురుగు మందులు ధరలు పెరిగాయి. కోకో గింజల ధర పెరిగిన తర్వాత కౌలు రేట్లు పెరిగాయి. ప్రస్తుతం ఎకరా కోకో తోటలకు రూ. లక్ష నుండి రూ.లక్ష 50 వేల వరకు కౌలు ఉంది. ఎకరాకు ఎరువులు, పురుగు మందులు, కూలీ ఖర్చులు రూ. 60 వేల వరకు ఖర్చు అవుతున్నాయి. కౌలు రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. కంపెనీలు సిండికేట్‌గా మారి రైతులను అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ప్రభుత్వం తగినంతగా జోక్యం చేసుకోకపోతే కోకో రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతారు.

ఎగుమతులు దిగుమతులు విధానం వలన కోకో రైతులు నష్టపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం వైపు నుండి తగిన జోక్యం లేదు. విదేశీ కోకో గింజల దిగుమతుల నిలుపుదలకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. ఫలితంగా దేశీయంగా రైతు నష్టపోవాల్సి వస్తోంది. ధర గురించి అడిగితే అధికారులు సప్లై-డిమాండ్ సూత్రం చెబుతున్నారు. 80 శాతం కోకోను దిగుమతి చేసుకుంటున్న మనదేశంలో సప్లై ఉన్నట్లా లేనట్లా? డిమాండ్ ఉన్నది గానీ సప్లై లేదు. మరి ఈ పరిస్థితుల్లో కోకో రైతుకు మెరుగైన ధర రావాల్సిన అవసరం ఉంది. ఎందుకు రావడం లేదో సమాధానం లేదు. గత సంవత్సరం ఘనాలో పంట దెబ్బతిని దిగుబడులు లేవు కాబట్టి అంతర్జాతీయంగా కోకోకు డిమాండ్ పెరిగింది. ఈ సంవత్సరం ఆఫ్రికన్ దేశాల్లో దిగుబడులు పెరిగాయి కాబట్టి ధర తగ్గిందని చెప్తున్నారు. అయినా ప్రస్తుతం కిలో కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర రూ.700 వరకు ఉంది. ఈ ధర రైతుకు రావడం లేదు. పైగా కంపెనీలు రైతుల నుండి గింజలు కొనుగోలు చేయడం లేదు. తమ దగ్గరున్న కోకో గింజలను వెంటనే కొనుగోలు చేయకపోతే కోకో రైతులు ఆత్మహత్యలే శరణ్యమంటున్నారు. ఇప్పటికే రైతుల ఆత్మహత్యలలో మన రాష్ట్రం దేశంలో మూడవ స్థానంలో ఉంది. కోకో రైతులను ఈ సంక్షోభం నుండి బయటపడేలా ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికపై చర్యలు చేపట్టకపోతే కోకో గింజల కొనుగోలు సమస్య మరింత తీవ్రమవుతుంది. సీజన్ గింజలు రైతు చేతికి వస్తున్నాయి. రైతు వద్ద మరింత నిల్వలు పెరిగితే కంపెనీలు కొనుగోలు చేయకపోతే మరింత నష్టపోతారు.

ధరల స్థిరీకరణ నిధి పథకం గురించి ప్రభుత్వాలు గొప్పగా చెబుతున్నాయి. ఆచరణలో అమలు లేదు. ప్రస్తుతం కంపెనీలు ఇస్తున్న ధర వల్ల రైతులు నష్టపోతున్నారు కాబట్టి వ్యత్యాసపు ధరను ప్రభుత్వాలు చెల్లించాలి. అందుకు రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత. విదేశీ కోకో గింజల దిగుమతుల నిలుపుదలకు కేంద్రంపై రాష్ట్రం ఒత్తిడి తేవాలి. రాష్ట్రంలో ఎక్కడా కోకో ప్రాసెసింగ్ యూనిట్లు లేవు. వీటిని ఏర్పాటుచేసి రైతుకు మంచి ధర వచ్చేలా ప్రభుత్వాలు శాశ్వత చర్యలు చేపట్టాలి.

రాష్ట్రంలో కొబ్బరి పంటలోనే కాకుండా ఆయిల్ పామ్ అంతర పంటగా కోకోని అభివృద్ధి చేసేందుకు చాలా అవకాశాలు ఉన్నాయి. అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉన్న కోకో పంట సాగు విస్తీర్ణం పెంచడమే కాకుండా మంచి దిగుబడి, ధర వచ్చే విధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. కోకో కు బోర్డు ఏర్పాటు చేసి వేలం ద్వారా కోకో గింజలు కొనుగోలు చేసే విధంగానైనా రైతులతో సంప్రదించి ఆ దిశగా ప్రభుత్వాలు ఆలోచించాలి. ఈ పరిస్థితుల్లో తమ సమస్యల పరిష్కారం కోసం కోకో రైతులు సంఘటితం కావడం తప్ప మరో మార్గం లేదు.

# లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్! కొంతమందికి పాలు సరిపడవు.. ఎందుకంటే?



పాలు సంపూర్ణాహారం. తల్లికి పాలు పడకపోతే.. పిల్లలకు ఆవు లేదా గేదె పాలు ఇచ్చి పెంచుతారు. సాధారణంగా అందరికీ సరిపడే పాలు.. కొంతమందికి మాత్రం సరిపడవు. పాలలోని చక్కెర వారి ఒంటికి సరిపడక పోవడంతో కడుపు ఉబ్బరం, నీళ్ల విరేచనాలు వంటి కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. ఈ పరిస్థితిని 'లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్' అంటారు. ఈ సమస్యపై అవగాహన కల్పించే కథనమిది. సాధారణంగా మనందరి చిన్నపేగుల్లో 'లాక్టేజ్' అనే ఎంజైమ్స్ విడుదలవుతాయి. ఇవి పాలలో ఉండే లాక్టోజ్ అనే చక్కెరను జీర్ణం చేస్తాయి. కొందరిలో ఈ ఎంజైమ్ ఉత్పాదన చాలా తక్కువగా ఉంటుంది. అలాంటి వారిలో 'లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్' అనే సమస్య కనిపిస్తుంది. ఈ లాక్టేజ్ అనే ఎంజైమ్.. పాలలోని చక్కెరను గ్లూకోజ్, గలాక్టోజ్ అనే రెండు పదార్థాలుగా మారుస్తుంది. ఇవి చాలా తేలిగ్గా చిన్నపేగుల్లోకి ఇంకిపోయి.. అక్కడి నుంచి రక్తప్రవాహంలో కలిసి దేహానికి శక్తిని అందిస్తాయి. ఒకవేళ ఈ లాక్టేజ్ చాలా చాలా తక్కువగా ఉంటే.. పాలలోని చక్కెర అయిన లాక్టోజ్ చిన్నపేగుల ప్రాంతంలో రక్తంలో ఇంకిపోకుండా పెద్దపేగుల్లోకి ప్రవేశిస్తుంది. జీర్ణం కాని ఆహారంగా అక్కడికి చేరుకున్న ఆ చక్కెర పదార్థాల్లో బ్యాక్టీరియా ఉత్పన్నం అవుతుంది. దాంతో కొన్ని ఇబ్బందికరమైన లక్షణాలు కనిపిస్తాయి.

**ఇందులో రకాలు లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్‌లో మూడు రకాలు. అవి..**

**ప్రైమరీ లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ :** చిన్నప్పుడు పాలు పట్టే సమయంలో ఉత్పత్తి అయ్యే లాక్టేజ్ మోతాదు.. శిశువుల్లో పాలు మాన్పించాక అకస్మాత్తుగా బాగా తగ్గిపోతుంది. దాంతో వాళ్లు పెరిగి పెద్దయ్యాక పాలు, పాల ఉత్పాదనల్ని సరిగ్గా జీర్ణం చేసుకోలేరు. సెకండరీ లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ : ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చి తగ్గాక.. ఒకవేళ చిన్నపేగుల్లో లాక్టేట్ ఉత్పాదన తగ్గిపోవచ్చు. ఇక మరికొందరిలో ఏదైనా సమస్య వచ్చి, చిన్నపేగుల ప్రాంతంలో శస్త్రచికిత్స జరిగినప్పుడు కూడా ఇదే జరగవచ్చు. ఇలా వచ్చిన సమస్యను 'సెకండరీ లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్' అంటారు. ఇలా జరిగినప్పుడు కనిపించే లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ వల్ల పేగుల్లో బ్యాక్టీరియా విపరీతంగా పెరగడం, సీలియాక్ డిసీజ్, క్రోన్స్ డిసీజ్ వంటి జబ్బులకు దారితీయవచ్చు. కంజెనిటల్/ డెవలప్‌మెంటల్ లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ : కొందరు చిన్నపిల్లల్లో స్వతహాగానే పుట్టినప్పటి నుంచి లాక్టేజ్ ఎంజైమ్ సరిగా ఉత్పాదన కాదు. ఇలాంటి పిల్లల్లో పసితనం నుంచే లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ సమస్య వస్తుంది.

**లక్షణాలు :** ఈ సమస్యతో బాధపడేవారిలో పాలు తాగిన 30 నిమిషాల నుంచి రెండు గంటల్లో కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. కేవలం పాలు మాత్రమే కాదు.. లాక్టోజ్ ఉన్న ఇతర ఆహారాలు తీసుకున్నా కూడా ఇవే లక్షణాలు కనిపిస్తాయి. అవి..

**నీళ్ల విరేచనాలు (డయేరియా)**

**వికారం/ వాంతులు**

**కడుపు కండరాలు పట్టేయడం (స్టమక్ క్రాంప్స్)**

**కడుపులో గ్యాస్ నిండటం**

**చికిత్స :** సాధారణంగా ఈ సమస్య వల్ల కలిగే ఇబ్బంది కొంతసేపటి తర్వాత దానంతట అదే సద్దుమణిగి పోవచ్చు. కొంతమందిలో మాత్రం దీనివల్ల కలిగే ఇబ్బందులు చాలా ఎక్కువగా ఉంటాయి. అయితే చికిత్స కోసం ఏ సమస్య కారణంగా ఇది వచ్చిందో తెలుసుకోవాల్సి ఉంటుంది. ఇలా ఆ సమస్య తాలూకు అసలు కారణానికి (అండర్‌లయింగ్ కాజ్‌కు) పూర్తి చికిత్స చేసినప్పుడు ఈ సమస్య కూడా తగ్గిపోవచ్చు.

**డాక్టర్‌ను ఎప్పుడు కలవాలంటే..**

ముందుగా చెప్పినట్లు సమస్య తీవ్రత తక్కువగా ఉన్నవారిలో ఇది దానంతట అదే తగ్గుతుంది. అలా కాకుండా పాలతో మాత్రమే కాకుండా ఇతర పాల ఉత్పాదనలు (డెయిరీ ప్రొడక్ట్స్) తీసుకున్నప్పుడు సమస్య తీవ్రత చాలా ఎక్కువగా ఉంటే.. డాక్టర్‌ను తప్పక సంప్రదించాల్సి ఉంటుంది.

# కార్పొరేట్.. లేడీ ఫింగర్!



ప్రకటనల రంగంలోనే తొలిసారిగా.. రెడిఫ్ ఫ్యూజన్ బ్రాండ్ సొల్యూషన్స్ అనే సంస్థ వినూత్నమైన అడ్వర్టయిజింగ్ ఏజెన్సీని ఏర్పాటుచేసింది. ఇందులో సీయీవో నుంచి కాపీ రైటర్ వరకు అందరూ మహిళలే. నిజానికి టీవీ, సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనల్లో.. చాలా వరకూ మహిళలకు సంబంధించిన ఉత్పత్తులే ఉంటాయి. ఆయా ప్రకటనల లక్ష్యం కూడా మహిళలే. కానీ ఆ మాధ్యమాన్ని పురుషులే శాసిస్తున్నారు. ఈ ధోరణికి కాలం చెల్లినట్టే అంటున్నారు యాడ్ గురువులు. అడ్వర్టయిజింగ్ నిపుణురాలు తీస్తా సేన్ ఈ కార్పొరేట్ ప్రమీల రాజ్యానికి నాయకత్వం వహిస్తున్నారు. ఏజెన్సీ పేరు కూడా వినూత్నంగానే పెట్టుకున్నారు.. లేడీఫింగర్! ఇప్పటికే అమెరికా, యూకేలాంటి చోట్ల 'అందరూ మహిళలే' కాన్సెప్ట్‌తో చాలా కంపెనీలు పుట్టుకొచ్చాయి. ఒక కవి హృదయాన్ని మరో కవి మాత్రమే అర్థం చేసుకోగలడు అన్నట్టు, ఒక మహిళ అంతరంగం ఇంకో మహిళకే అర్థం అవుతుంది. దీంతో ప్రకటనల ఇతివృత్తాల ఎంపిక సులభం అవుతుంది. కానీ, పురుషాధిక్య ప్రపంచంలో ఈ మహిళా బృందం ఎంతవరకు విజయం సాధిస్తుందో చూడాలి.

# కళలతో ఒత్తిడిని గెలిచా



ఫిన్‌టెక్ సంస్థ కినారా క్యాపిటల్స్ సీయీవో హార్దిక షాకు చిత్రలేఖనం అంటే ఇష్టం. టీనేజ్‌లోనే కుంచెతో స్నేహం మొదలైంది. ఆ బంధం ఇప్పటికీ కొనసాగుతున్నది. 'ఇప్పుడిప్పుడే పర్ఫెక్షన్ కోసం ప్రయత్నిస్తున్నా. ముఖ్యంగా పోర్ట్రెయిట్స్ మీద దృష్టి పెడుతున్నా. మొదట్లో పెన్సిల్‌తో గీసేదాన్ని. ఆ తర్వాత చార్‌కోల్ ఎంచుకున్నా. ఆయిల్ పెయింటింగ్స్ కూడా అలవోకగా వేస్తున్నా. ఒత్తిడి నుంచి బయట పడటానికి కళలను మించిన మాధ్యమం లేదు' అంటారామె.

కినారా క్యాపిటల్స్‌కు తెలంగాణ సహా ఆరు రాష్ట్రాల్లో నూటపాతిక శాఖలు ఉన్నాయి. గత ఏడాది రూ. 2,500 కోట్ల మొత్తాన్ని చిన్న వ్యాపారులకు రుణంగా ఇచ్చింది. 'దేనికీ సులభంగా తలవంచకూడదు. ఎప్పుడూ ఓటమిని అంగీకరించకూడదు. అందుకే నేను పట్టుబట్టి కుండలు చేయడం నేర్చుకున్నా. ఇప్పుడు ఆ కుండల మీద పెయింటింగ్స్ వేస్తున్నా. మొత్తానికి మనకంటూ కొంత సమయం కేటాయించుకోవాల్సిందే' అని తోటి మహిళలకు చెబుతారు హార్దిక. ఆమె వయసు యాభై ఒకటి. రిటైర్మెంట్ ఆలోచనలు లేవు కానీ.. భవిష్యత్తు గురించి లోతుగానే ఆలోచిస్తున్నారు.

# అలంకరణకు పరిశ్రమ హోదా.. సౌందర్య సంరక్షణకు అంతర్జాతీయ ప్రమాణాలు

అలంకరణకు ఓ పరిశ్రమ హోదా తెచ్చారు. సౌందర్య సంరక్షణకు అంతర్జాతీయ ప్రమాణాలు జోడించారు. సామాన్యులను సెలెబ్రిటీలుగా మార్చారు. సెలెబ్రిటీలను స్టార్స్‌గా మెరిపించారు. వేలమంది మహిళలకు ఉపాధి శిక్షణనిచ్చి.. సమాజంలో నిలువగలమనే, గెలువగలమనే ఆత్మవిశ్వాసం నింపారు. కష్టాలకు, కన్నీళ్లకు తావులేని అందమైన సమాజమే తన లక్ష్యమని చెబుతారు 'మిర్రర్స్ లగ్జరీ సెలూన్స్' అధినేత్రి గూడపాటి విజయలక్ష్మి. అందానికి అద్దంతో అనుబంధం ఎక్కువ. కష్టపడేవారికే విజయం సొంతమవుతుంది. ఈ రెండు అంశాలే.. విజయలక్ష్మిని మునుముందుకు నడిపిస్తున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ నెల్లూరు జిల్లా వాకాడులో పుట్టిందామె. చదువుకునే రోజుల్లోనే ఏదైనా సాధించాలనే కసి ఉండేది. అదే స్కూల్ చాంపియన్‌ను చేసింది. అప్పటికి తనకు తెలిసినవి రెండే.. చదువు, క్రీడలు. చదువు ఓ సమస్యే కాదు. తను ఏకసంథాగ్రాహి. క్రీడలంటారా? మైదానంలో దిగితే శివంగే. లాంగ్‌జంప్‌లో ప్రతి ప్రయత్నం ఓ రికార్డే. ఖోఖోలో ప్రత్యర్థి జట్టుకు చెమటలు పట్టించేది. తనే కాదు, తనవాళ్లూ అందరికంటే ముందుండాలని తాపత్రయపడేది. సాయంత్రం బడి నుంచి వచ్చాక తమ్ముడికి, చెల్లికి ప్రత్యేకంగా ట్యూషన్లు చెప్పేది.




**కొత్త మలుపు**


విజయలక్ష్మి చదువు పూర్తయ్యే సమయానికి.. ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లో అనేక మలుపులు చోటు చేసుకున్నాయి. కాంగ్రెస్ అధిష్ఠానం నేదురుమల్లి జనార్దన్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎంపిక చేసింది. ఆ నిర్ణయం విజయలక్ష్మి జీవితాన్నీ మలుపు తిప్పింది. కొత్త సీఎం తమ కుటుంబానికి ఆత్మీయుడు కావడంతో శుభాకాంక్షలు చెప్పడానికి హైదరాబాద్ వచ్చిందామె. నేరుగా చీఫ్ మినిస్టర్ బంగ్లాకు వెళ్లింది. ఆ సమయంలో పక్కనే ఉన్న స్టార్ ప్రొడ్యూసర్ రామానాయుడుకు 'మా ఊరమ్మాయే. మీ దగ్గర ఏదైనా పని ఉంటే తీసుకోండి. చాలా టాలెంటెడ్' అని పరిచయం చేశారు నేదురుమల్లి. తిరిగి వెళ్లేటప్పుడు తన విజిటింగ్ కార్డు ఇచ్చి.. 'ఆఫీస్‌కు వచ్చి కలవమ్మా' అని చెప్పారు రామానాయుడు. మరుసటిరోజే వెళ్లి కలిసింది. అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ఉద్యోగం ఇచ్చారాయన. సినిమా పరిశ్రమ అంటేనే ఓ రంగుల లోకం. ఆ తళుకుల జగత్తును దగ్గర నుంచీ చూసిందామె. వెండితెర మేడిపండు చందమని తెలియడానికి ఎంతో సమయం పట్టలేదు. దీంతో, ఆ పరిశ్రమతో సంబంధం లేని వ్యక్తిని పెండ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంది. అలా ప్రవీణ్ గూడపాటి ఆమె జీవితంలో ప్రవేశించారు.

**లక్ష్యం వైపుగా**

అప్పటి వరకూ తారల మధ్య తారలా వెలిగిన విజయలక్ష్మి పెండ్లి తర్వాత నాలుగు గోడలకే పరిమితమైంది. ఇల్లు, సంసారం.. ఇదే జీవితంగా మారిపోయింది. అంతలోనే అంతర్మథనమూ మొదలైంది. 'పెళ్లయితే ఇంతేనా? కలల ప్రయాణం ఆగిపోవాల్సిందేనా? నేను సాధించాల్సింది ఏమీ లేదా? ప్రతిదానికీ ఇంకొకరి మీద ఆధారపడి బతకాల్సిందేనా?' అని తనను తాను ప్రశ్నించుకుంది. ఆ ప్రశ్నలే ఆమెకు దిశానిర్దేశం చేశాయి. అప్పటికే బాబు కడుపులో ఉన్నాడు. తనకు బ్యూటీ సెలూన్ నిర్వహణలో కొంత అవగాహన ఉండేది. దీంతో సొంతంగా వ్యాపారం ప్రారంభించాలని నిర్ణయించుకుంది. అందం అనగానే అద్దమే మనసులో మెదులుతుంది. కాబట్టే, తన సౌందర్యశాలకు 'మిర్రర్స్ సెలూన్' అని పేరు పెట్టింది. అప్పటికే ఆమెకు సినిమా పరిశ్రమతో స్నేహ సంబంధాలు ఉండటంతో.. పెద్దపెద్ద తారలంతా తరలిరావడం మొదలైంది.



# ఒంటి చేత్తో దేశాలను పాలిస్తున్న మహిళా నాయకులు వీళ్లే..!




తొమ్మిది నెలలలో ఓ బిడ్డకు ప్రాణంపోయగల శక్తి స్త్రీకి ఉంది. కానీ, చట్టసభలలో ఆమె ప్రాతినిధ్యానికి ఉద్దేశించిన బిల్లు మాత్రం మూడు దశాబ్దాలు గడిచినా చట్టరూపం దాల్చలేదు. మొత్తానికి గ్రహణం వీడింది. లోక్‌సభ ఆమోదం పొందింది. అయినా, మహిళ పాలన మనకు కొత్తేం కాదు. తరాలుగా తన నాయకత్వ ప్రతిభను నిరూపించుకుంటూనే ఉన్నదామె. స్వాతంత్ర్యం తర్వాత ఏర్పడిన మొట్టమొదటి క్యాబినెట్‌లో మంత్రిగా కొలువైన అమృత కౌర్ నుంచి ఇప్పటి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వరకు చాలామంది మగువలు దేశానికి ప్రాతినిధ్యంవహించారు. ఇక విశ్వ మహిళలు ఇందిరాగాంధీ, మార్గరెట్ థాచర్, అంగ్‌సాన్ సూకీ, బెనజీర్ భుట్టో తమదైన ముద్రతో అంతర్జాతీయ సమాజాన్ని ప్రభావితం చేశారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళా దేశాధ్యక్షులను కూడా తలుచుకుని తీరాలి. %పాకిస్తాన్ నుంచి విడివడిన దేశం. ఛాందసం ఒకవైపు, మిలటరీ ప్రాబల్యం మరోవైపు.. అధికార పీఠం పీకనొక్కే ప్రయత్నం చేస్తున్న సందర్భం. ఈ సవాళ్లను తట్టుకుంటూనే 15 ఏళ్లుగా బంగ్లాదేశ్‌ను పాలిస్తున్న షేక్ హసీనాను తల్చుకుంటే చాలు, మహిళల నాయకత్వ సామర్థ్యం పట్ల మన అనుమానాలన్నీ పటాపంచలైపోతాయి. మిలటరీ తిరుగుబాటులో బంగ్లాదేశ్ జాతిపితగా భావించే తండ్రి ముజిబుర్ రెహమాన్‌ను, తల్లిని, కొడుకును, ముగ్గురు సోదరులను కోల్పోయింది. అయినా నిబ్బరంగా రాజకీయాల్లోకి దిగి, తండ్రి వారసత్వాన్ని చాటుకున్నది. తిరుగుబాట్లను తట్టుకుని తిరుగులేని నాయకురాలిగా నిలిచింది. ఆమెకు దీటుగా నిలిచింది కూడా మరో మహిళే.. ఖలీదా జియా! సమర్థ ప్రధానిగా దేశాన్ని గాడిన పెడుతున్నారు హసీనా.

**తాయ్ ఇంగ్ వెన్**

తైవాన్.. ఒక అతిచిన్న దేశం. ప్రచ్ఛన్న యుద్ధంలో, ప్రపంచశక్తుల అహంకారంతో నలిగిపోయిన ప్రాంతం. అయినా ఆ సంక్షోభాల మధ్య నిలదొక్కుకోవడమే కాకుండా ధనిక దేశంగా మారింది. ఈ మార్పును విశ్లేషకులు 'తైవాన్ మిరకిల్' గా పేర్కొంటారు. పక్కనే ఉన్న చైనా ఎప్పుడెప్పుడు తైవాన్‌ను ఆక్రమిద్దామా అని ఎదురుచూస్తూ ఉంటుంది. ఓ పసికూన ప్రపంచశక్తిని ఎదుర్కొని నిలబడి, ముందుకు సాగడం వెనుక ఆ దేశాధ్యక్షురాలు తాయ్ ఇంగ్ వెన్ ఉన్నారు. ఆమె తండ్రి ఓ ఆటో షాప్ యజమాని. తొమ్మిది మంది పిల్లల మధ్య సాధారణ జీవితం గడిపింది. అంచెలంచెలుగా ఎదుగుతూ, ఈ స్థాయికి చేరుకున్నది. దేశ అభివృద్ధిని వేగవంతం చేస్తూ, చైనా కవ్వింపులను నేర్పుగా ఎదుర్కొంటూ, అంతర్జాతీయ సమాజంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ%గా% ప్రపంచంలోని ప్రతిభావంతులైన నాయకుల జాబితాలో చోటు సంపాదించుకున్నది. వారసత్వంతోనే మహిళలు రాజకీయాల్లో విజయం సాధిస్తారనే అపోహను పటాపంచలు చేసింది.

**ఎలిజబెత్ బోన్**

ప్రపంచ యుద్ధం తర్వాత ఫ్రాన్స్ కనీవినీ ఎరుగని సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. కొవిడ్ దెబ్బకైతే, నిలదొక్కుకోలేకపోయింది. ఈ విలాసదేశాన్ని ఇప్పుడు పేదరికం, నిరుద్యోగం అవహించాయి. ఈ నేపథ్యంలో దేశ ప్రధాని పదవిని చేపట్టిన ఎలిజబెత్ మీదే అందరి ఆశలూ! ఎలిజబెత్‌కు పదకొండేండ్లు ఉన్నప్పుడు.. ఆమె తండ్రి ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో ప్రభుత్వ సంరక్షణలో పెరిగింది ఎలిజబెత్. బాగా చదువుకుని ప్రభుత్వ అధికారిగా పాలనకు దగ్గరైంది.

ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ఐదేళ్లలోనే ప్రధాని పదవి చేపట్టింది. పరిపాలన దక్షతతో.. దేశపరిస్థితులను చక్కదిద్దుతూనే, మైనారిటీ ప్రభుత్వాన్ని నెట్టుకొస్తున్నది. మహిళా నాయకులు ఆర్థిక, రాజకీయ సంక్షోభాల్ని నిలువరించలేరనేవాదనను కొట్టిపారేస్తున్నది ఎలిజబెత్.

**జార్జియా మెలోని**

2022లో ఫోర్బ్స్ పత్రిక 'ప్రపంచంలోనే అత్యంత శక్తివంతులైన మహిళలు' పేరుతో ఓ జాబితాను విడుదల చేసింది. అందులో తొలి పది స్థానాల్లో చోటు దక్కించుకున్న ఏకైక ప్రధాని జార్జియా మెలోని. ఇటలీ నేత. మహిళలు రాజకీయాల్లోకి అనుకోకుండా వస్తారే కానీ, ఆ రంగాన్ని ఉద్దేశపూర్వకంగా ఎంచుకోరు అనే అభిప్రాయాన్ని కొట్టిపారేసే కెరీర్ తనది. కౌమారం నుంచే ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొంటున్నది. 2022లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. 'ఎవరిని నేతగా ఎంచుకోవాలి?' అనే విషయం మీద రోజుల తరబడి తర్జనభర్జన కొనసాగింది. దాన్ని దాటుకుని ప్రధాని పీఠాన్ని అందుకున్నది జార్జియా. కొవిడ్, అక్రమ వలసలు, డ్రగ్స్ లాంటి సమస్యల పట్ల కఠినమైన వైఖరి ప్రదర్శించింది. భారత్ సహా ఎన్నో దేశాలతో మంచి సంబంధాలు కొనసాగించింది. ఇటలీ తొలి మహిళా ప్రధాని కూడా జార్జియానే!

**ఆనా బ్రన్‌బిక్**

ఓ చిన్న దేశం. ప్రపంచ రాజకీయాలను ఎదుర్కొని ముందుకు సాగడమే కష్టం. అందులోనూ చుట్టూ ఎన్నో వివాదాలు. ఇదీ సెర్బియా పరిస్థితి. వేల ఏళ్ల చరిత్ర ఉన్న ఈ దేశం తన సరిహద్దుల్లోని కొసావా, బోస్నియా సమస్యలతో నలిగిపోతున్నది. వాటికి తోడు అటు అమెరికా, ఇటు రష్యా.. ఈ రెండూ కూడా సెర్బియా తమకే మద్దతు ఇవ్వాలని ఆశిస్తుంటాయి. ఇక కొవిడ్ ఓ కొత్త తలపోటు. ఈ నేపథ్యంలో తొలి మహిళా ప్రధానిగా గెలిచారు ఆనా. అంతేకాదు! స్వలింగ సంపర్కురాలిగా ప్రకటించుకొన్న అతికొద్ది మంది నాయకులలో తనూ ఒకరు. 2017లో పదవిని చేపట్టిన ఆనా ఎన్నో సంక్షోభాల నుంచి దేశాన్ని గట్టెక్కించారు. పార్టీ చేతిలో కీలుబొమ్మ అని ఎగతాళి చేసినా.. వ్యక్తిగతంగా, పాలనాపరంగా లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నారు.

**సాహ్లె వర్క్ జూడ్**

ఆఫ్రికా.. ఆదిమ మానవుడి పుట్టిల్లు అని చెబుతారు. కానీ ఆధునిక ప్రపంచంలో నిలదొక్కుకోలేకపోయింది. అణచివేత, బానిసత్వంతో చీకటి ఖండంగా మారింది. పేదరికం, నిరక్షరాస్యత లాంటి సమస్యలు ఎలాగూ ఉన్నాయి. వాటికి తోడు అనేక అంతర్గత అలజడులు ఆఫ్రికా దేశాలను అతలాకుతలం చేస్తున్నాయి. అలాంటి ఓ గడ్డ.. ఇథియోపియా. ఆ దేశ అధ్యక్షురాలు వర్క్ జూడ్. 35 ఏళ్ల క్రితం రాయబారిగా మొదలైన ఆమె రాజకీయ ప్రయాణం, 2018లో ఆ దేశ తొలి మహిళా అధ్యక్షురాలి స్థాయికి చేరుకుంది. నిర్ణయాల విషయంలో ఎంత కఠినంగా ఉంటుందో, మానవతలో అంత ఉదారంగా వ్యవహరిస్తుందని సాహ్లెకు పేరు. వేల మంది ఖైదీలకు క్షమాభిక్ష పెట్టడమే ఇందుకు ఉదాహరణ. 'మహిళల గురించి నేను మరీ ఎక్కువగా మాట్లాడుతున్నా అనుకుంటున్నారేమో ఇది ఆరంభం మాత్రమే' అంటూ తన ఆశయాన్ని స్పష్టం చేస్తారు వర్క్ జూడ్.

**ఆరంభమే..**

.. వీళ్లు మాత్రమే కాదు. ఐస్‌లాండ్, డెన్మార్క్, జార్జియా, స్లొవేకియా, గ్రీస్, టాంజానియా, హంగెరీ లాంటి దేశాలకూ మహిళలే సారథ్యం వహిస్తున్నారు. పాలనలో ఎవరికీ తీసిపోమని నిరూపిస్తున్నారు. పౌరులను కన్నబిడ్డల్లా తీర్చిదిద్దగలమని, దేశాన్ని ఇంటిలా చక్కదిద్దగలమని చేతల్లో చాటుతున్నారు ఈ నారీ నేతలు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఈ నమ్మకానికి కొనసాగింపు.

## మూగ బంధం





రోడ్డుమీద ఏ ప్రమాదమో జరిగి, తోటి మనుషులకు రక్తమోడుతున్నా తమదారిన తాము వెళ్లే రోజులివి. ఇక, జంతువులకు దిక్కెవరు? మహ్మద్ సుమ మాత్రం.. ఎక్కడ ఏ మూగ జీవికి ఇబ్బంది కలిగినా వెంటనే బయల్దేరి వచ్చేస్తారు. ఎక్కడ ఏ వన్యప్రాణిని అంగడి సరుకులా విక్రయిస్తున్నారని సమాచారం అందినా.. క్షణాల్లో వాలిపోతారు. నోరులేని జీవాలకు బాసటగా నిలుస్తారు. అధికారుల సహకారంతో అక్రమారుల ఆట కట్టిస్తారు.

మహబూబాబాద్‌లోని జగన్ కాలనీ సుమ చిరునామా. కన్నవారు మహ్మద్ సుభాని, సలీమ. ఇద్దరూ సమాజ సేవకులే. 'సృష్టిలోని ప్రతి ప్రాణికి మనిషితో సమానంగా జీవించే హకు ఉందని, వాటి స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒకరిదని నా తల్లిదండ్రులు తరచూ చెప్పేవారు. ఆ మాటలే నన్ను ఇటువైపు నడిపించాయి' అంటారామె. దిక్కులేని పిల్లికూనలు, గాలిపటం మాంజా తగిలి రెకలు విరిగిన రామ చిలుకలు, కుకల బారినపడిన గుడ్ల గూబలు, విద్యుదాఘాతానికి గురైన పావురాలు, రోడ్డు ప్రమాదంలో నడుము విరిగిన ఆవులు.. ఇలా ప్రమాదంలో ఉన్న ప్రతి జీవీ ఆమెకు ఆత్మబంధువే. పశు వైద్యుల సాయంతో చికిత్స అందించడంతో పాటు అవి పూర్తిగా కోలుకునే వరకూ ఆశ్రయం ఇస్తారు.

వన్యప్రాణుల విక్రయాలను నిలువరించి అక్రమారులను అటవీశాఖ అధికారులకు అప్పజెప్పిన సందర్భాలూ అనేకం. విదేశీ వలస పక్షులను, జల్మా జాతి పక్షులను, నక్షత్ర తాబేళ్లను కాపాడి వరంగల్ నగరంలోని వన విజ్ఞాన కేంద్రానికి తరలించిన ఘటనలూ ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన సంచార పశు వైద్యశాల(1962) గురించీ విస్తృతంగా ప్రచారం చేస్తారు సుమ. ఆ చొరవలో భాగంగా మండల పరిధిలోని 21 గ్రామాలలో పాదయాత్ర చేపట్టారు. సుమ సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవంనాడు ఘనంగా సన్మానించింది.

## హిందీ చందనం!

పిల్లల కోసం పెద్దలు కథలు రాయడం ఎంత కష్టమో. పిల్లల కోసం పెద్దలు ఆ కథలు చదవడం కూడా అంతే కష్టం. అయితే, ఇష్టం ఉంటే ఏదీ కష్టం కాదని అంటున్నారు గజ్వేల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయిని డాక్టర్ సిరిసిల్ల చందన. పిల్లల పాఠాల కోసం కథలు చదువుతూ.. చివరికి ఆ కథలపైనే పరిశోధన చేసి డాక్టరేట్ సాధించారామె. హిందీ బాలసాహిత్యంపై తెలంగాణలో జరిగిన తొలి పరిశోధన ఇది. సాధనమున పనులు సమకూరు ధరలోన అన్న మాటను నిజం చేసిన చందన కథ ఇది..చిన్నప్పటి నుంచీ సాహిత్యం అంటే ఇష్టం. హిందీ కథల పుస్తకాలు, కామిక్స్ బాగా చదివేదాన్ని. నాన్న ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో వారెంట్ ఆఫీసర్‌గా పని చేసేవారు. తరచూ ట్రాన్స్‌ఫర్స్ ఉండేవి. బదిలీ ఉత్తర్వులు వచ్చిన ప్రతిసారీ ఊళ్లు మారేవాళ్లం. ఎంత దూరంలో ఉన్నా సరే.. తరచూ మా సొంతూరు సిరిసిల్లకు వచ్చేవాళ్లం. దీంతో రైలు ప్రయాణాలు ఎక్కువగా ఉండేవి. అదీ రెండుమూడు రోజుల సుదీర్ఘ యాత్రలే. రైల్వే స్టేషన్‌కు వెళ్లగానే నాన్న మమ్మల్ని బుక్ స్టాల్‌కు తీసుకుపోయేవారు. నాకు, అన్నయ్యకు, తమ్ముడికి ఇష్టమైన కామిక్ బుక్స్ కొనిచ్చేవారు. అలా మా రైలు ప్రయాణం.. చందమామ, విక్రమ్ బేతాళ్, సూపర్ మ్యాన్ సిరీస్, సరిత, ఫెమినా తదితర పత్రికలతో హుషారుగా సాగిపోయేది.

**హిందీ ప్రేమ..**

బెంగళూరులోని కేంద్రీయ విద్యాలయలో చదువుతున్నప్పుడు హిందీ టీచర్ ప్రేమా సింగ్‌తో మంచి అనుబంధం ఉండేది. ఆమె పాఠం చెప్పే విధానం బాగా నచ్చేది. పద్యాలను, శ్లోకాలను చక్కగా విశ్లేషించేవారు. ఆ స్ఫూర్తితో ప్రాచీన కావ్యాలు, ప్రేమ్‌చంద్ నవలలు, కథలు చదివాను. హిందీ భాష, సాహిత్యం మీద అభిమానం పెంచుకున్నాను. ఆ ప్రేమ



కాలేజి రోజుల్లో ఇంకా పెరిగింది. బీఏలో హిందీ లిటరేచర్ తీసుకున్నాను. చాలా మంది హిందీలో పాస్ మార్కులు వస్తే చాలనే ధోరణితో ఉంటారు. దీంతో హిందీ టీచర్‌కు ప్రాధాన్యం తగ్గింది. హైస్కూల్‌లో అయిదేళ్లు చదివినా హిందీలో మాట్లాడలేరు. దీనికి మన విద్యా విధానంలోని లోపాలే కారణం. టీచర్లు ఎంతసేపూ భాషను సాహిత్యంతో జోడించి చెబుతున్నారు. ఇంతకు మించి వాళ్లకు అదనపు మెటీరియల్ దొరకట్లేదు. అందువల్లే పిల్లలకు హిందీ నేర్పలేకపోతున్నారు. విద్యార్థులూ నేర్చుకోలేకపోతున్నారు. అందుకు భిన్నంగా మా తరగతి గదిలో కొన్ని ప్రయోగాలు చేశాను. రోజూ పాఠం అయిపోయాక విద్యార్థులతో హిందీలో మాట్లాడిస్తాను. వచ్చినా రాకున్నా కచ్చితంగా మాట్లాడాలి. అలా అయితేనే భాష వస్తుందని వాళ్లను ప్రోత్సహిస్తాను. 'సాటర్‌డే.. ఫన్‌డే' పేరుతో పిల్లలతో చిన్న చిన్న నాటికలు వాటిలోని సంభాషణలు వాళ్ల భాషా సామర్థ్యాన్ని పెంచుతాయి. విద్యార్థులతో నీతికథలు చెప్పిస్తాను. మధ్యలో ఏవైనా తెలుగు పదాలు వాడితే హిందీ పదాలు గుర్తు చేస్తాను. పుట్టిన రోజున చాక్లెట్లు కాకుండా పిల్లల కథల పుస్తకాలు తెమ్మని చెప్తాను. తరగతి గదిలో ఒక దండెం కట్టి, ఆ పుస్తకాలను వేలాడదీస్తాను. పిల్లలు తమకు ఇష్టమైన పుస్తకాన్ని తీసుకుని చదువుకోవచ్చు. నేను పిల్లలకే కాదు టీచర్లకూ పాఠాలు చెప్పాను. ఎన్‌సీఈఆర్‌టీ నేషనల్ రిసోర్స్ పర్సన్‌గా హిందీ టీచర్లకు వీడియో, ఆడియో ఎడిటింగ్, పవర్‌పాయింట్ ట్కస్లైడ్ ప్రజెంటేషన్, డిజిటల్ కంటెంట్ రూపకల్పన గురించి నేర్పించాను. ఎస్‌సీఈఆర్‌టీకి కూడా హిందీ రీసోర్స్ పర్సన్‌గా ఉన్నాను. టీ శాట్ కోసం 25 హిందీ పాఠాలు (డిజిటల్) రూపొందించాను.

**పిల్లల్లా చదివా..**

మధ్యలో ఆగిపోయిన చదువును కొనసాగిస్తూ.. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎంఏ (హిందీ), ఎంఫిల్ పూర్తిచేసి 2018లో పీహెచ్‌డీలో చేరాను. ఆ సమయంలో నేను ఓ విద్యార్థిగా మారిపోయాను. కె. శ్యాంసుందర్ గారు నాకు గైడ్. హిందీ బాలసాహిత్యానికి సంబంధించిన తెలంగాణలో ఏ పరిశోధనా జరగలేదు. నాదే మొదటి ప్రయత్నం. నేషనల్ బుక్ ట్రస్ట్ (ఎన్‌బీటీ) ప్రచురించిన హిందీ బాలసాహిత్యం గురించి నేను పరిశోధన చేశాను. ఇందులో ఎన్‌బీటీ హిందీ బాలసాహిత్య వర్గీకరణ, వివిధ దశలను విశ్లేషించడంతోపాటు పిల్లల ఆలోచనల్లో, సృజనాత్మకతలో వచ్చిన మార్పుల్ని కూడా చర్చించాను.

## అక్షర అర్చన!




శిథిల స్థితిలో నిర్మాణాలు.తాగునీరు లేని తరగతి గదులు. విరిగిన బెంచీలు. ముక్కలైపోయిన కుర్చీలు. పిడికెడు మంది విద్యార్థులు. ఇదంతా ఆమె బాధ్యత తీసుకోవడానికి ముందు మాట. అర్చన నోగూరి ప్రధానోపాధ్యాయురాలి హోదాలో కాలుపెట్టగానే పరిస్థితుల్లో మార్పు వచ్చింది. కొద్దికాలంలోనే అత్యుత్తమ పాఠశాల స్థాయికి చేరింది ఆ సర్కారు బడి. ఆ చొరవకు గుర్తింపుగానే ఆమె జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు.'పాఠశాల సమాజానికి దూరంగా ఉండొద్దు. సమాజంలో ఓ భాగం కావాలి. అంతెందుకు? ప్రభుత్వ పాఠశాలల కోసం సర్కారు చాలా చేస్తున్నది. ఉచితంగా పుస్తకాలు ఇస్తున్నది. మధ్యాహ్న భోజనంలో పోషకాహారం అందిస్తున్నది. యూనిఫామ్ సమకూరుస్తున్నది. టీచర్లు కూడా ఎంతోకొంత చేయగలిగితేనే పిల్లలు అన్ని రకాలుగా ఎదుగుతారు'.. ఇప్పుడే కాదు. విద్యార్థి దశ నుంచీ బోధన రంగం మీద నా నిశ్చితాభిప్రాయం ఇది. ఇరవై మూడేండ్ల క్రితం.. నా కల నిజమైంది. ఏరికోరి ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్నాను. చాలా పాఠశాలల్లో పనిచేశాను. పదేండ్ల క్రితం మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం రెబ్బెన పల్లి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయురాలిగా వచ్చాను.

రెండు వేల జనాభా ఉన్న పెద్ద గ్రామం అది. కానీ, పాఠశాలలో 30 మంది విద్యార్థులే ఉన్నారు. దాదాపు మూతపడే స్థితిలో ఉంది. ఒక బడి తలుపులు మూసుకుంటే.. వందల జీవితాలు చీకటి పాలవుతాయి. ఏ విద్యాలయానికీ ఆ దుస్థితి రాకూడదు. ఎలాగైనా మా పాఠశాలను బతికించుకోవాలని నిర్ణయించుకున్నా. ఇక్కడ ఇంగ్లిష్ మీడియం లేకపోవడంతో చాలామంది తమ పిల్లల్ని ప్రైవేటు పాఠశాలకు పంపేవారు. ఇంటింటికీ తిరిగి కన్నవారితో మాట్లాడాను. టీచర్లు లేరు, తాగునీటి వసతి లేదు, కనీసం ఇంగ్లిష్ మీడియం ఉన్నా పంపేవాళ్లం.. ఇలా రకరకాల కారణాలు చెప్పారు. గ్రామసభ నిర్వహించి అందరి సహకారం కోరాను. సానుకూల స్పందన వచ్చింది. ఆ భరోసాతో బడి సమీపంలోని ఎస్సీ కాలనీలో ప్రతి కుటుంబాన్నీ కలిశాను. ఆర్థిక భారంతో పిల్లలను చదివించలేకపోతున్న తల్లిదండ్రులతో మాట్లాడి 25 మంది పిల్లల్ని చేర్చుకున్నాను.

**పట్టుదలతో మెప్పించి..**

రోజూ అందరికంటే ముందు నేనే బడికి వెళ్లేదాన్ని. లెక్కలు రాని పిల్లలకు లెక్కలు నేర్పేదాన్ని. తెలుగులో వెనుకబడినవారికి చదవడం, రాయడం అలవాటు చేయించాను. ఆ ఏడాది విద్యార్థుల్లో వచ్చిన మార్పును అంతా గమనించారు. దీంతో రెండో ఏడాది 90 మంది పిల్లలు వచ్చారు. ఆ తర్వాత, రాష్ట్ర ప్రభుత్వ చొరవతో మా పాఠశాల పూర్తిస్థాయి ఇంగ్లిష్ మీడియం స్కూల్‌గా మారింది. దీంతో పక్కనున్న ఎల్లారం గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి పాతిక మందిని చేర్పించారు. వాళ్లను చూసి ముత్యంపేట, చింతపల్లి, దండేపల్లి, వెంకటాపూర్ నుంచీ పిల్లలు వచ్చారు. అయితే, విద్యార్థుల సంఖ్య పెరిగాక కూడా తాగునీటి వసతి ఉండేది కాదు. తరగతి గదులూ అంతంతమాత్రమే. సర్పంచ్ చొరవ తీసుకుని.. పాడైపోయిన రెండు గదులను బాగు చేయించారు.

అప్పటి ఎమ్మెల్సీ రూ.1.10 లక్షలతో బోరు వేయించారు. మోటారు పెట్టించారు. ఆ తర్వాత రెబ్బనపల్లికి చెందిన రాజేంద్రప్రసాద్ అనే ప్రవాస పూర్వ విద్యార్థి బెంచీలు, వాటర్ ప్యూరిఫయర్ సమకూర్చారు. ఇవన్నీ చూసి.. హైదరాబాద్ నుంచి ఓ ఫౌండేషన్ డిజిటల్ ఎడ్యుకేషన్ పెట్టండి మేము మద్దతు ఇస్తామని ముందుకొచ్చింది. ఆరు కంప్యూటర్లు అందించింది. వాటితో ఒక ల్యాబ్ ఏర్పాటు చేసుకున్నాం. పిల్లలకు కంప్యూటర్ బేసిక్స్ నేర్పేందుకు ఒక ఇన్‌స్ట్రక్టర్‌ను నియమించి.. నా సొంత డబ్బుతో నెలకు రూ.3 వేల జీతం ఇస్తున్నాను. అలా పిల్లల సంఖ్య 190కి పెరిగింది. విద్యార్థులకు సరిపడా సిబ్బంది లేకపోవడంతో.. దాతల సహకారంతో ఇద్దరు ప్రైవేటు టీచర్లను పెట్టుకున్నాం. అయినా మరో ఇద్దరు అవసరం అయ్యారు. సొంత నిధులతో వాళ్లనూ నియమించాను. మొత్తం ఆరుగురు టీచర్లు రావడంతో ఒక్కసారిగా అంతా మారిపోయింది. కరాటే ఇన్‌స్ట్రక్టర్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నాం. ఆడపిల్లలకు ఆత్మరక్షణ అవసరమనే ఉద్దేశంతో ప్రత్యేక కరాటే తరగతులు నిర్వహిస్తున్నాం.

**ప్రపంచంతో పరిచయం..**

ప్రతి క్లాస్ రూమ్‌కు ఒక రీడింగ్ కార్నర్ (లైబ్రరీ) ఏర్పాటు చేశాం. అక్కడ 100 నుంచి 150 పుస్తకాలు ఉంటాయి. ఖాళీ సమయంలో వాటిని చదువుకోవచ్చు. చదవగానే సరిపోదు, మరునాడు సమీక్ష రాసుకొని రావాలనే నియమం పెట్టాం. దీనివల్ల వ్యక్తీకరణ మెరుగుపడుతుంది. ఎంతో మెరుగుపడింది కూడా. మా పిల్లలు చిన్నచిన్న కథలు రాస్తున్నారు. వాటన్నిటినీ ఓ పుస్తకంగా తీసుకొచ్చే ఆలోచన ఉంది. విద్యార్థులను తరచూ బయటికి తీసుకు వెళ్తాను. రైతులతో, గొర్రెల కాపరులతో, పంచాయతీ సిబ్బందితో.. ఇలా రకరకాల వ్యక్తులతో మాట్లాడిస్తాను. పర్యావరణ పరిరక్షణపైనా అవగాహన కల్పిస్తున్నా. ఇటీవల మట్టి వినాయకులను తయారు చేసి పంపిణీ చేశారు మా విద్యార్థులు. రెసిడెన్షియల్ స్కూల్‌లో, మోడల్ స్కూల్‌లో గణనీయమైన సీట్లు సాధిస్తున్నారు మా వాళ్లు. ఒకరికి హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశం లభించింది. మా తాత నోగూరి పురుషోత్తం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేశారు. మనసున్న మనిషి. ఎన్నో జీవితాను తీర్చిదిద్దారు. ఆయన స్ఫూర్తితోనే నేను ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్నా. ఉద్యోగంలో చేరాక డిగ్రీ, నాలుగు పీజీలు చేశాను. పీహెచ్‌డీ చేస్తున్నాను. ఇటీవల అందుకున్న జాతీయ అవార్డును సమష్టి కృషి ఫలితంగా భావిస్తాను. బడిని బాగు చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

# బుట్ట బొమ్మ మరీ అంత చీప్ అయ్యిందా..?



బుట్ట బొమ్మ పూజా హెగ్డే రెండేళ్ల క్రితం వరకు టాలీవుడ్ లో టాప్ ప్లేస్ లో ఉండగా వరుస సినిమాలు నిరాశపరచడంతో అమ్మడికి అవకాశాలు రాలేదు. హారిక హాసిని వారి గుంటూరు కారం సినిమా వచ్చినట్టే వచ్చి మిస్ అయ్యింది. అప్పటి నుంచి టాలీవుడ్ లో పూజా హెగ్డే సినిమా అంటూ రాలేదు. బాలీవుడ్ లో కూడా అమ్మడికి పెద్ద ఆశించిన జోష్ కనిపించట్లేదు. ఐతే ఉన్నంతలో పూజా హెగ్డేకి కోలీవుడ్ లో ఆఫర్లు వస్తున్నాయి. ప్రస్తుతం అమ్మడు తమిళ్ లో రెండు క్రేజీ ప్రాజెక్టులు చేస్తుంది.అందులో ఒకటి సూర్య రెట్రో సినిమా కాగా మరొకటి దళపతి విజయ్ జన నాయగన్. రెట్రో సినిమా కార్తీక్ సుబ్బరాజ్ డైరెక్షన్ లో వస్తుంది. ఈ సినిమా మే 1న రిలీజ్ లాక్ చేశారు. రెట్రో నుంచి ఈమధ్యనే వచ్చిన సాంగ్ తో పూజా హెగ్డే సందడి మొదలైంది. ఐతే కెరీర్ కాస్త అటు ఇటుగా ఉన్న టైం లో కోలీవుడ్ నుంచి వచ్చిన ఛాన్స్ కాబట్టి పూజా బేబీ రెమ్యునరేషన్ విషయంలో పట్టింపులు లేనట్టుగా ఉందని తెలుస్తుంది.సౌత్ లో ముఖ్యంగా టాలీవుడ్ లో టాప్ ప్లేస్ లో ఉన్న టైం లో మంచి రెమ్యునరేషన్ అందుకున్న ఈ అమ్మడు ప్రస్తుతం ఆఫర్లు వస్తే చాలు పారితోషికం సంగతి తర్వాత అన్నట్టుగా ఉంటుందట. రెట్రో సినిమాకు మామూలుగా ఆమె తీసుకునే రెమ్యూనరేషన్ కన్నా చాలా తక్కువ తీసుకుందని చెబుతున్నారు. ఐతే రెట్రో సినిమాతో పూజా సౌత్ లో సూపర్ కంబ్యాక్ అవ్వాలని చూస్తుంది.రెట్రోలో పూజా పాత్రకు కూడా మంచి వెయిట్ ఉంటుందని టాక్. అంతకుముందు పూజా అంటే కేవలం గ్లామర్ షో కోసమే అన్న టాక్ ఉండేది కానీ రెట్రో సినిమాలో మాత్రం అమ్మడి క్యారెక్టర్ నెక్స్ట్ లెవెల్ అని టాక్. ఇక ఈ సినిమా తర్వాత విజయ్ జన నాయగన్ లో కూడా పూజా సర్ ప్రైజ్ చేస్తుంది. ఐతే ఆ సినిమా రిలీజ్ కు చాలా టైం ఉంది కాబట్టి ఈలోగానే మళ్లీ తిరిగి ఫాం లోకి రావాలని చూస్తుంది. కోలీవుడ్ సరే కానీ పూజా బేబీకి తెలుగులో మరో ఛాన్స్ ఎప్పుడంటూ ఆమె ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఒకటి రెండు సినిమాల్లో పూజా హెగ్డే ని తీసుకుంటున్నారన్న డిస్కషనే తప్ప ఏది ఫైనల్ అవ్వట్లేదు.

# 25 ఏళ్లు వచ్చే వరకూ
# రకుల్ వెంట మమ్మీ!

ఇండస్ట్రీకి వచ్చే కొంత మంది హీరోయిన్ల వెంట తప్పకుండా వాళ్ల మమ్మీలుంటారు. కుమార్తెల్ని మమ్మీలు వెంటాడటం అన్నది మోడలింగ్ నుంచే మొదలవుతుంది. కొందరు నేరుగా హీరోయిన్లు అయితే గనుక అక్కడ నుంచి మమ్మీల ప్రస్తాన కూడా కనిపిస్తుంటుంది. హీరోయిన్ల వెంట మమ్మీలుంటే? అన్ని వేళల అన్ని రకాల సంరక్షణ దొరుకుతుందని హీరోయిన్లు భావిస్తుంటారు. ఇండస్ట్రీలో నిలదొక్కుకునే వరకూ కచ్చితంగా మమ్మీలు కనిపిస్తుంటారు. పరిశ్రమ బాగా అలవాటై..అంతా పరిచయస్తులుంటే వాళ్ల మమ్మీలకు ఓ నమ్మకం దొరుకుతుంది. ఇక్కడ బిడ్డ సెక్యూర్ గానే ఉంటుంది అన్న నమ్మకం కలిగిన తర్వాత తిరిగెళ్లిపోతుంటారు. అప్పటివరకూ హీరో యిన్ తోక లాగే వెంట తిరుగుతుంటారు. ముఖ్యంగా హీరోయిన్ ని ఎక్కడైనా ఒంటరిగా విడిచిపెడతారు గానీ... షూటింగ్ సెట్స్ లో మాత్రం అస్సలు విడిచిపెట్టరు. తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ కూడా అలాంటి అనుభవన్నే ఎదుర్కొంది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా రివీల్ చేసింది. రకుల్ ప్రీత్ సింగ్ ని వాళ్ల మమ్మీ 25 ఏళ్లు వచ్చే వరకూ తన వెంటే ఉందిట. సినిమాల్లోకి వచ్చిన కొత్తలో అస్సలు విడిచిపెట్టి ఉండేవారు కాదుట. ఇండస్ట్రీలో తాను కుదురుకునే వరకూ తన వెంట ఉండి అన్ని రకాలుగా సహాయం అందించిందని తెలిపింది. అలాగే ఈ రంగంలో రకుల్ తొలి సంపాదన 5 వేలు అట. మోడలింగ్ సమయంలోనే అంత మొత్తం అందు కుందిట. తాను ఈ రోజు ఈ స్థాయిలో ఉండటానికి ప్రత్యేకించి తల్లిదండ్రులే కారణమంటోంది. వాళ్ల సహకారం లేనిదే తాను ఏది సాధించలేనని అంది. ఆ మాత్రం సహకారం లేకపోతే చాలా రకాల ఇబ్బందులు ఎదుర్కునే దాన్ని అని గుర్తు చేసుకుంది. మోడల్ గా కెరీర్ ఆరంభించిన అమ్మడు అటుపై హీరోయిన్ గా ఎదగడం తెలిసిందే. ప్రస్తుతం అమ్మడు నిర్మాత జాకీ భగ్నానీ పెళ్లి చేసుకోవడానికి రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. వీరిద్దరి వివాహం బుధవారం ఘనంగా గోవాలో జరుగుతుంది. ఈ వేడుక కేవలం ఇరు కుటుంబాలు.. సన్నిహితులు.. స్నేహితుల సమక్షంలోనే జరుగుతుంది.





# బ్లాక్ సారీలో బేబీ పాప..
# సో బ్యూటీఫుల్!

తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఒక కొత్త ట్రెండ్ సెట్ చేస్తూ నటనలోనూ, గ్లామర్ లోనూ ముందుకు సాగుతున్న నటి వైష్ణవి చైతన్య. లేటెస్ట్ గా సోషల్ మీడియాలో ఆమె షేర్ చేసుకున్న బ్లాక్ సారీ లుక్ ఫోటోలు సోషల్ మీడియాను హీటెక్కించాయి. ట్రెడిషనల్ లుక్స్ లోనూ, మోడ్రన్ స్టైల్స్ లోనూ తన అందాన్ని ఎలివేట్ చేస్తూ, అభిమానులను ఆకట్టుకుంటోంది. బ్లాక్ సారీలో మెరిసిపోతున్న ఆమెను చూసిన ప్రతి ఒక్కరూ “గ్లామర్ కి కొత్త నిర్వచనం” అని చెప్పేలా ఉంది. వైష్ణవి చైతన్య తన కెరీర్‌ను షార్ట్ ఫిల్మ్ తో ప్రారంభించినప్పటికీ, ఆమె అసలైన గుర్తింపును “బేబీ” సినిమాతో సంపాదించుకుంది. సాయి రాజేష్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్స్ ఆఫీస్ వద్ద సెన్సేషనల్ హిట్ గా నిలిచింది. ఈ సినిమాలో వైష్ణవి తన అద్భుతమైన అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఈ సినిమా తెలుగులో దాదాపు రూ. 100 కోట్లకు పైగా వసూళ్లు సాధించడంతో పాటు, ఆమెకు ప్రముఖ దర్శకుల దృష్టిని ఆకర్షించే అవకాశం అందించింది.

“బేబీ” తర్వాత ఆమెకు వరుస అవకాశాలు వచ్చాయి. దిల్ రాజు ప్రొడక్షన్స్‌లో తెరకెక్కిన “లవ్ మీ” సినిమాలో ఆమె చేసిన పాత్ర కూడా విశేషంగా ప్రసంశలు అందుకుంది. ఇప్పుడు సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కుతున్న సినిమాలోనూ ఆమె ప్రధాన పాత్రలో నటిస్తోంది. వైష్ణవి ప్రస్తుతం ప్రేక్షకులు అందరి అభిమానాన్ని సంపాదించుకుంటూ, స్టార్ హీరోయిన్ గా ఎదుగుతోంది. అందం మరియు అభినయం సమపాళ్లలో ఉన్న వైష్ణవి చైతన్య, ఇన్స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఈ బ్లాక్ సారీ లుక్స్ ఆమె స్టైలింగ్ పై ఉన్న స్పష్టమైన అభిరుచిని చూపిస్తాయి. సింప్లిసిటీతో కూడిన ఈ ఫోటోలు ఆమె స్టైల్‌ను మరింత ఎలివేట్ చేశాయి. ట్రెడిషనల్ లుక్ లోనూ, మోడ్రన్ స్టైలింగ్ లోనూ సాటి నటీమణులకు పోటీగా ఉండేలా వైష్ణవి తన ప్రత్యేకతను నిలబెట్టుకుంటోంది. వైష్ణవి కేవలం గ్లామర్ నటిగా మాత్రమే కాకుండా, తన ప్రతి పాత్రలోనూ బలమైన అభినయాన్ని చూపించడానికి ప్రయత్నిస్తోంది. ఆమె సినిమాల ఎంపిక, నటనలో కృషి, అభిమానులను మరింత చేరువ చేస్తోంది. ప్రస్తుతం ఆమె చేతిలో ఉన్న ప్రాజెక్టులు టాలీవుడ్ లోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ఆమెను నిలబెట్టే అవకాశాలను అందించనున్నాయి.